VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం ▲ 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: మంగళవారం జూన్ 19, 1956 ★ సంచిక 66

ప్రాజెక్టు భూముల అమ్మకం

కర్నూలు, జూన్ 18

ఇప్పుడు నిర్మాణమవుతున్న, రేపు నిర్మించబోతున్న ప్రాజెక్టుల క్రింద భూములన్నింటికీ పట్టాలివ్వగూడదని లోగడ నిషేధించబడింది. ఇప్పుడీ నిషేధాన్ని సడలించడానికి ప్రభుత్వం యోచిస్తోందని రెవెన్యూ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు నేడు పత్రికా విలేఖరులకు తెలిపారు. రాజకీయ బాధితులకు భూములివ్వడానికి వీలుగా నిషేధాన్ని ఇప్పుడు సడలించనున్నట్లు, అయితే వీరికి పట్టాలిచ్చే విషయంలోమాత్రం ఏమీ తేలనట్లు తెలుస్తోంది. (వి. వి)

మాస్కోకు భారతీయ పత్రికా రచయితలు

లండన్, జూన్ 17

సోవియట్ పత్రికా రచయితల మండలి ఆహ్వానంపై భారతీయ, దక్షిణ అమెరికా పత్రికా రచయితలు 18 మంది నేడు మాస్కో చేరుకున్నారని టాస్ వార్తాసంస్థ తెలిపింది. ఫిన్లండు రాజధాని హెల్సింకీలో జరిగిన అంతర్జాతీయ ప్రజాతంత్ర పత్రికా రచయితల మహాసభలో పాల్గొన్నవారే ఈ 18 మంది వీరిలో పత్రికా సంపాదకులూ, రేడియో వ్యాఖ్యాతలూ, పత్రికావిలేఖరులూ ఉన్నారు.

దురాక్రమణపూరిత కూటాలకు దూరంగా వుండండి

ఆసియా ఆఫ్రికా దేశాల ప్రజలకు అఖిల భారత శాంతి సంఘం విజ్ఞప్తి

నెహ్రూ, టిటో, నాజర్ల సమావేశం సంభవం

ఢిల్లీ అధికారవర్గాల కథనం

న్యూఢిల్లీ, జూన్ 17

వచ్చేనెల బ్రియోనీ దీవిలో నెహ్రూలూ, టిటోలు ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపేటప్పుడు ఆ చర్చలలో ఈజిప్టు ప్రధాని కర్నల్ నాజర్ కూడా పాల్గొనవచ్చునని తెలుస్తోంది. కర్నల్ నాజర్ జూలై 13 నుంచి 19 వరకూ యుగోస్లావియాలో వుంటారు.

అడ్రియాటిక్ సముద్రంలో వున్న ఈ బ్రియోనీ దీవిలో టిటో విశ్రాంతికోసం బస చేస్తూవుంటారు.

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అస్వస్థతవల్ల నెహ్రూకార్యక్రమం తలక్రిందులు కాకుండా వుండే పక్షంలో బ్రియోనీ దీవిలో జరిగే చర్చలు త్రైపాక్షిక చర్చలు కాగలవని ఇక్కడి అధికార వర్గాలంటున్నాయి.

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో ప్రధాని నెహ్రూ చర్చలు జూలై 7, 8 తేదీలలో జరుగనున్నవని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు కాని, వాయిదా వేసినట్లుకాని వాషింగ్టన్‌నుంచి నేటి పొయింత్రం వరకూ సూచనలేమీ రాలేదు.

నెహ్రూ పారిస్‌నుంచి జూలై 18 న యుగోస్లావియాకు చేరుకొంటారు. అక్కడనుంచి ఆయన, ఈజిప్టు ప్రధాని కర్నల్ నాజర్ కలిసి విమానంమీద ఆ మధ్యాన్నం కైరో చేరుకొంటారు. అక్కడ ప్రధాని నెహ్రూ రెండు రోజులుంటారు.

ఈ బ్రియోనీ సమావేశానికి చాలా ప్రాముఖ్యం వుందంటున్నారు. ఈ సమావేశంలో పాల్గొనే మూడు గొప్ప దేశాల ప్రతినిధులూ ఏ రాజ్యకూటంలోనూ చేరబోయేటట్టున్నవారకపోవడంవల్ల దీనికి ఈ ప్రాముఖ్యం వచ్చిందంటున్నారు. ఇటు మార్షల్ టిటో సోవియట్ పర్యటననూ, అటు ప్రధాని నెహ్రూ వాషింగ్టన్ పర్యటననూ ముగించిన వెంటనే ఈ సమావేశం జరుగుతోంది. అందుకని వీరు ఉభయులూ అమెరికా, రష్యాల కాలా వైఖరులను గురించి పరస్పరం చర్చించుకోవడానికి వీలుంటుందంటున్నారు.

ఆఫ్గన్ భూకంపం

చనిపోయినవారి సంఖ్య 270 అని ఇప్పటికి తెలిసినట్లు

కాబూల్ రేడియో

కరాచీ, జూన్ 17

ఒక వారంరోజుల క్రితం ఆఫ్గనిస్తాన్‌లో ఒక విశాల ప్రాంతంలో సంభవించిన భూకంపం ఫలితంగా 270 మంది చనిపోయారనీ, 190 మంది గాయపడ్డారనీ కాబూల్ రేడియో తెలిపింది. అయితే ఈ లెక్కలు ఇంకా అసంపూర్ణమని తెలుస్తోంది. శిథిలమైన ప్రాంతాల్లో చిక్కుకొన్నవారి రక్షణ కార్యక్రమం ఒకవంక సాగుతూంటే, మరొకవైపు చిన్న చిన్న భూకంపాలు ఇంకా వస్తూనే ఉన్నాయి.

ఆఫ్గనిస్తాన్ దేశంలో చాలాభాగంలో రోడ్లు, రైలు రవాణామార్గాలు తెగిపోయాయి. రేడియో సంబంధాలు కూడా తెగిపోయాయి.

శిరోమణి అకాలీదళం

యథాతథంగా ఉంచాలని నిర్ణయం

అమృతసర్, జూన్ 17

శిరోమణి అకాలీదళ కార్యవర్గం నిన్న సమావేశమై సిక్కుల రాజకీయ, మతహక్కుల సంరక్షణార్థం దళాన్ని యథాతథంగానే ఉంచాలని నిర్ణయించారు. మాస్టర్ తారాసింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పెప్సూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రారేవాలా సిక్కులను కాంగ్రెసులో చేర్చాలని చేసిన ప్రతిపాదనను చర్చించడానికి ఈ సమావేశం జరిగింది.

ప్రత్యేకంగా ఆహ్వానించబడిన ముగ్గురు పెప్సూ శాసనసభ్యులుకూడా సమావేశానికి హాజరయ్యారు.

అకాలీదళ కార్యదర్శి ప్రకటన

శిరోమణి అకాలీదళ కార్యదర్శి శ్రీ గ్యానీకర్తార్ సింగ్ దళం మొదట ప్రతిపాదించిన పంజాబీసుబా (రాష్ట్రం) గురించి చర్చించే పక్షంలో రాండు. టేబుల్ మహాసభలో పాల్గొనడానికి తాము సంసిద్ధమని నేడు ప్రకటించారు.

[illegible] టేబుల్ సమావేశాన్నీ జరపాలని మహా పంజాబు సమితిలోని మితవాదులు లోగడ ప్రకటించారు.

శ్రీ కర్తార్ సింగ్ ఒక సమావేశంలో మాట్లాడుతూ మహాపంజాబు సమితి వారులు ఒకప్రక్కన రౌండు టేబుల్ సభి అంటూ మరొకప్రక్క ఉద్రిక్తతను రెచ్చగొడుతున్నారని అన్నారు. శ్రీ రారేవాలా తలపెట్టిన విధానం చాలా తొందరపాటుతో కూడుకొన్నదని అన్నారు.

లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారికి మద్రాసు శాస్త్రోక్తమన్ పౌరసన్మానం చేసింది.

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ సమావేశం

హైద్రాబాద్‌లో జూన్ 30, జూలై 1వ తేదీలలో

విజయవాడ, జూన్ 16

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ సందర్భంలో ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ సమావేశం జూన్ 30, జూలై 1 వ తేదీలలో హైద్రాబాదులో జరుగుతుంది. సమావేశం 30 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ కార్యాలయంలో ప్రారంభమవుతుంది. సభ్యులంతా తప్పక హాజరుకాగోరుతాను.

సమావేశంలో ఈ క్రింది అంశాలు చర్చనీయాంశంగా వుంటాయి.

(1) రాష్ట్ర కమిటీ రాజకీయ, నిర్మాణ విమర్శాత్మకరిపోర్టు నివ్రాయడానికి నియమించబడిన డ్రాఫ్టింగ్ కమిటీ తీర్మానం.

(2) విశాలాంధ్ర కమిటీ నిర్మాణం గమనిక - విజయవాడ మీదుగా వచ్చే సభ్యులు హైద్రాబాదు స్టేషన్‌లోనూ, కర్నూలు మీదుగా వచ్చేవారు శాచివుడా స్టేషనులోనూ దిగి, హిమాయత్ నగర్‌లో నున్న పార్టీ కార్యాలయానికి రావాలి.

ఆగ్నేయాసియా బాగ్దాదుకూటాలు కాశ్మీర్ సమస్యపైజోక్యంకలిగించుకొన్నందుకు నిరసన

జైపూర్, జూన్ 18

ఆశయాలలోనూ, స్వభావంలోనూకూడా దురాక్రమణపూరితంగా వున్న ఆగ్నేయాసియా - బాగ్దాద్ సైనిక సంఘాలను నిరసిస్తూ ఇక్కడ సమావేశమైన అఖిలభారత శాంతిసంఘంవారు తీర్మానం చేశారు.

మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న అఖిలభారత శాంతిసంఘ సమావేశాలు నిన్న రాత్రితో ముగిశాయి. సైనికకూటాలమీదా, భారత పాక్ సంబంధాలమీదా, ఆఫ్రో ఆసియా సమస్యమీదా శాంతి ఉద్యమంవారి సాంస్కృతిక కార్యక్రమాలపైనమీదా తీర్మానాలు చేశారు.

సైనిక కూటాలమీద చేసిన తీర్మానంలో ఈకూటాలు భారత స్వాతంత్ర్యానికీ, జాతీయ సార్వభౌమత్వ స్వాతంత్ర్య ప్రతిపత్తికీ, యావదాసియా ఆఫ్రికా దేశాలకూ క్రమాదికరంగా తయారయ్యాయని నిరసించారు. ఇటీవల ఈ కూటాలకు సైనికసహాయ సంఘాలన్న ఒక ముసుగుకూడా కలిగారు. కాని అవి ఈ కూటాల స్వభావంకాని, అవి [illegible] తీసుకు వస్తూరాలేదని అతీర్మానంలో పేర్కొన్నారు. ఇలాంటి కూటాలతో ఎలాంటి సంబంధాలూ పెట్టుకోనవద్దని ఆసియా ఆఫ్రికా దేశాల వారికి విజ్ఞప్తి చేశారు. బాగ్దాదు, ఆగ్నేయాసియా కూటాలు కాశ్మీర్ సమస్య విషయంలో అవసర జోక్యం చేసుకొన్నందుకు ఆ తీర్మానంలో తీవ్రంగా నిరసించారు. భారత-పాక్ సంబంధాల విషయంలో చేసిన తీర్మానంలో ఉభయ దేశాల ప్రజలూ స్నేహ సహకార ధోరణిలో కలిసి పనిచేసి, తమ ఆర్థికస్థోమతను పెంచుకోవాలనీ, ప్రజలజీవన స్థాయిని పెంపొందించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతను పెంచే విధానాలన్నీ అరికట్టవలసిందని ఉభయదేశాల ప్రజలకూ విన్నవించారు.

ఉభయ దేశాలలోనూ సాంస్కృతిక బృందాలు పరస్పర పర్యటనలు జరపాలనీ, ఉభయ దేశాలమధ్య పరస్పర లాభకరంగా వర్తకం సాగాలనీ, యిలా రైవరకూడు ఉభయ దేశాల సంబంధాలు చక్కబడగలవని వారు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

బీహారులో వరదల బీభత్సం

పాట్నా, జూన్ 17

గోసీ, తదితర బీహారు నదులకు వరదలు వస్తున్నాయి. రెండు నదులకుపైగా గ్రామాలకు సంబంధించిన పంటపొలాలు నష్టపడ్డాయి.

కంగారది భాగల్పూర్, దక్షిణ బెహరాసరాయ్‌వద్ద ఉరకలువేస్తూ ప్రవహిస్తున్నది. సుల్తాన్‌గంజ్ పట్టణంలో శాంతిభంగాన్ని నివారించే ప్రయత్నం జరుగుతోంది. ముజఫర్‌పూర్ జిల్లాలో పదకొండు గ్రామాలు బగ్మతీ, గండకీ నదుల ప్రవాహం వేగానికి నురయ్యే ప్రమాదంవుంది.

వాడకం ముప్పావుశాతం తగ్గుముఖం పట్టాయి.

ఎగువనుతులకోసం మూడు కోట్ల గజాలు కేటాయించామంటే అదంత పెద్ద మొత్తమేమీ కాబోదన్నారు. జాతీయ పరిశ్రమకు ప్రభుత్వం యిస్తున్న సహాయాన్నిబట్టి ఇప్పటి ధరలమబట్టి చూస్తే ఎగుమతులకోసం 'ఈ మూడు కోట్ల గజాలు తయారుకావడంలో పెద్ద చిక్కేమీ ఉండబోదన్నారు.

ప్రభుత్వ వ్యాపార సంస్థ

శ్రీ కృష్ణమాచారి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18

ప్రభుత్వ వ్యాపార సంస్థల ద్వారానే వర్తక వ్యాపారాలను నాగించాలని ప్రభుత్వం ఇంతవరకు ప్రైవేటు వర్తకుల నెవరినీ బలవంతపెట్టలేదనీ, అయితే కొంతకాలం తరువాత 'కొన్ని విషయాల్లో సలహాలను' యివ్వవచ్చునని కేంద్ర పరిశ్రమల వాణిజ్యశాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

పత్రికావిలేఖరులడిగిన ఒకప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి జవాబు చెబుతూ యిలా అన్నారు:

"మేము ఎప్పుడూ వర్తకులకు కొనిరాము. ఆదేశాలనుమాత్రం యిస్తాము ప్రైవేటు యజమానులు తమ వర్తక వ్యాపారాలను ఫలానావిధంగా జరపాలని ఆదేశాలుకూడా పంపలేదు. అవి అవసరమనుకుంటే ప్రభుత్వం అవి కూడా చేస్తుంది వర్తకాభివృద్ధికి సంబంధించినంతవరకు ప్రైవేటు వర్తకులు వారిష్టంవచ్చినట్టు చేయవచ్చు కొద్దికాలం గడిచిన తరువాత కొన్ని విషయాలలో వారికి మేము సలహాలను యివ్వవచ్చును."

లంక రాజిభాష

ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఘటించేందుకు జాఫ్నాసభ తీర్మానం

కొలంబో, జూన్ 18

లంకలో సింహళభాషనే రాజభాషగా అమలు జరపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఘటించేందుకు జాఫ్నాలో జరిగిన ఒక పెద్ద సభలో తీర్మానించారు.

తమిళభాష మాట్లాడేవారు అత్యధిక సంఖ్యాకంగా గల జాఫ్నాలో మేయరు యస్. యస్ నవరత్నమ్ అధ్యక్షతన ఈ సభ జరిగింది. తమిళ ప్రజలు నివసించే ప్రాంతాలన్నిటి నుండి పార్లమెంటుకు ఎన్నికయిన వారు ఈ సభలో ప్రసంగించారు.

తమిళ ప్రాంతాల పార్లమెంటు సభ్యులు పార్లమెంటును బహిష్కరించాలనీ, తమిళ బాలబాలికలు సింహళీ పాఠశాలలను బహిష్కరించాలనీ, తమిళభాష మాట్లాడే ప్రభుత్వోద్యోగులు సింహళీ భాషను నేర్చుకోకూడదనీ ఇటువంటివి ఆరు అంశాలు గల ఒక బోయ్‌కాట్ ప్రణాళికను తమిళ కాంగ్రెసు నాయకుడు పొన్నాంబలమ్ సభలో వివరించాడు.

గుమాస్తాలసంఘం నిరసన

సింహళభాష నొక్కడానికే రాజభాషగా సుస్థిరంకావాలన్న ప్రభుత్వ నిర్ణయంపట్ల తమ తీవ్ర నిరసనను తెలిపేందుకు 16 వేల మంది సభ్యత్వం గల గుమాస్తాల సంఘం కార్యవర్గం నిర్ణయించింది.

సైప్రస్‌లో బ్రిటిష్ సైనికుల దురవస్థ

దావాగ్నిలో చిక్కుకొని అనేకుల మరణం

నికోసియా, జూన్ 17

సైప్రస్‌దీవిపై బ్రిటిష్ దురాక్రమణ అంతం కావాలని పోరాడుతూన్న గ్రీకుదేశభక్తులకు కేంద్రమయిన ఒకఅడవిప్రాంతంపై అయిదు వేలకుపైగా బ్రిటిష్ సైనికులు పెద్ద పెట్టున దాడిసాగిస్తున్నారు. ఇది ఆగ్నేయ సైప్రస్‌లో నికోసియాకు 50 మైళ్ళ దూరం ఉంది. ఇంతలోకి ఆ అడవి అంటుకుంది. భయంకరంగా విజృంభించిన ఆ దావాగ్నిలో చిక్కుకొని చాలమంది బ్రిటిష్ సైనికులు చనిపోతున్నారు.

ఈ విధంగా ఎంతమంది సైనికులు చనిపోయారో లెక్క తేలడం లేదని బ్రిటిష్ అధికారులు ఒక ప్రకటన చేశారు. ప్రాణాలతో బయటపడిన వారిని హెలికాప్టర్ విమానాల ద్వారా ఆసుపత్రులకు చేరవేస్తున్నారు.

అనంతపురం డి. యం. ఓ. సస్పెన్షన్

అనంతపురం, జూన్ 18

అనంతపురంజిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టరు తిమ్మారెడ్డిగారిని ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు, మెడికల్ స్యానిటరీ అసిస్టెంట్ డైరెక్టరు చర్యతీసుకొన్నట్లు తెలుస్తున్నది.

డాక్టరు పి. జగన్నాథంగారు ఈ డి యం. ఓ గా నియమింపబడ్డారు. ఆయన కొద్దిరోజులలోనే చార్జీ తీసుకోవచ్చు.

డాక్టరు తిమ్మారెడ్డిగారి ప్రభుత్వ విశాలాంధ్ర పాఠకులకు విదితమే. (వి. వి)

ఢిల్లీకి శ్రీ కళా వెంకట్రావుగారి పయనం

కర్నూలు, జూన్ 18

వ్యవసాయ సంస్కరణల గురించి ప్రణాళికసంఘం వారితోను, కేంద్ర మంత్రులతోను చర్చించేందుకు ప్రణాళిక శాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావు ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నారు.

గిరిజనుల రుణభారాన్ని తగ్గించడానికి బిల్లు

ప్రవేశపెట్టడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయం

(విశాలాంధ్ర-విలేఖరి)

కర్నూలు, జూన్ 18

కొండజాతులవారు పావుకార్లపద్ధతిన చేసిన రుణాలను తగ్గించివేయడానికి వీలుగా ఆంధ్ర ప్రభుత్వం ఒక బిల్లు తీసుకురావడానికి ఉద్దేశించింది.

బిల్లు స్వరూపం, బిల్లును అమలు చేసేవిధానం, తగ్గించిన అప్పులను అక్కడి ప్రజలు తీర్చివేయడానికి కల్పించవలసిన అవకాశాలు మొదలైన సమస్యలను పరిశీలించడానికి నల్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించారు.

ఈకమిటీలో విద్య, వ్యాయకాళ, సహకారశాఖల కార్యదర్శులు, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు సభ్యులుగా ఉంటారు.

గిరిజనుల ఆర్థికాభివృద్ధి నిమిత్తం సహకార సంస్థలను నెలకొల్పాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఇలా కొన్నిమార్గాలను సూచించారు

హామీ చేసిన సిఫారసులకు సంబంధించి వారి దేశంలో ఉత్పత్తి ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించడానికి అవసరమైతే కొంతమంది నిపుణులను రష్యా పంపించవలసి రావచ్చు

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవలంబించిన విధానాలనే ఈ సందర్భంలో కూడా అనుసరించవచ్చు ఆ తరువాత సాంకేతిక పరిజ్ఞానం మనం సంపాదించవచ్చు

ఢిల్లీలో నికోసియాలోని అమెరికన్ వైస్ కాన్సిల్ మరణం

గ్రీసు దేశభక్తుని బాంబుకి గురి

వాషింగ్టన్, జూన్ 17

సైప్రస్‌లోని నికోసియాలో గ్రీసు దేశభక్తుని బాంబుకి గురి అయి గత రాత్రి చనిపోయిన అమెరికన్ వ్యక్తి అక్కడి అమెరికన్ వైస్ కాన్సిల్ అని గుర్తుపట్టారు. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖవారు తెలిపారు.

రసాయనిక పదార్థాల ఉత్పత్తి గురించి రష్యానిపుణుల నివేదిక

తమకు చాలా కనువిప్పుగా ఉందని శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 18

రసాయనిక పదార్థాల ఉత్పత్తి గురించి రష్యా నిపుణులు తయారుచేసిన నివేదిక చాలా కనువిప్పుగా ఉందని పరిశ్రమలమంత్రి అన్నారు. భారీ యంత్రపరికరాల తయారీ నిమిత్తం ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి గల అవకాశాలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోందని కూడా ఆయన అన్నారు.

ఈ విషయం గురించి పత్రికా విలేఖరులకు పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరిస్తూ రెండు మూడు నెలల్లో ఇందుకు సంబంధించిన ఒక పెద్ద ముందడుగు వేయబోతున్నామని అన్నారు.

ఇంకా ఇలా అన్నారు.

"యంత్ర పరికరాల తయారీ సామర్థ్యాన్ని వివిధ విధాలుగ అభివృద్ధి చేస్తాం. జనసాంద్ర, బట్టల మిల్లులకు అవసరమైన యివ్వడంద్వారా వాటిని నడిపే యంత్ర సామగ్రితో పునర్నిర్మాణం చేయడానికి సహాయం చేస్తాము దేశంలో ఉక్కు ఫ్యాక్టరీల అభివృద్ధికి ఈ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలు బాగా ఉపకరిస్తాయి. యంత్రపరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు ముందుగా కావలసిన సామాగ్రిని మాత్రం యితరదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సివస్తుంది.

"రసాయనిక పదార్థాల విషయంలో పరిశ్రమల అభివృద్ధిసంస్థ, మందులకు రంగులకు కావలసిన ప్రాథమిక పదార్థాల తయారుపై కేంద్రీకరిస్తుంది ఈ సమస్యపై రష్యన్ నిపుణులు అప్పటికే ఒక నివేదిక తయారు చేసి యిచ్చారు: ఇటలీ నిపుణులు కూడా ఒక నివేదికను సమర్పిస్తారు.

రష్యా నిపుణులు తయారు చేసిన నివేదిక చాలా ప్రతిభావంతంగా ఉంది ఈ సమస్య గురించి ఇంతవరకుమనకు తెలియనివన్నిటినీ చెప్పి మనం కన్నులు తెరచేలా చేసింది. ముఖ్యంగా క్షార ద్రవ్యాలను దేశంలో ఉండే మూలికలతో తయారుచేసే పద్ధతిని చెప్పి దీని ఉత్పత్తిని చాల సులభతరం చేసింది. పశ్చిమదేశాలలో ఇందుకై చేసే క్రమవిధానమంతా ఇక్కడ జేయనవసరంలేకుండా పోయింది. మందులు తయారు చేయడంలోను ఇతర రసాయనిక ద్రవ్యాలను తయారు చేయడంలోనుకూడా రష్యా నిపుణులు తమ అభిప్రాయాలను తెలిపారు.

ఓవర్సీర్స్ కోర్సు

ఎస్. ఎస్ ఎల్. సి అభ్యర్థులు (బ్యాచిలర్, కొన్ని మార్కులు తక్కువ వచ్చి తప్పినవా) సివిల్ ఇంజనీరింగులో మద్రాసు అండ్ ఆంధ్ర గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు, ఈ కోర్సు పేరుగాంచి, పోస్టల్ ద్వారాగాని చదవవచ్చును. పోస్టల్ విద్యార్థులకుకూడా ప్రాక్టికల్ క్లాసులు నిరంగు ఇవ్వబడును. హాస్టలు కలదు. ప్రాస్పెక్టసుకు, దరఖాస్తు ఫారమునకు ఒక రూపాయి మనీఆర్డరుద్వారా ప్రిన్సిపాల్, మద్రాస్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, 97 స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు - 2 అడ్రసుకు పంపండి ఎం. టి. కూపనులో మీ పేరు, అడ్రసు విడివిడిగా అక్షరాలలో వ్రాయండి.

సి. జి. బిందు మాధవరావు.

బి ఎస్‌సి., బి. ఇ, ఏ. ఎం. బి ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్.

కాలేజి ప్రారంభం 25-6-56 తేదీ

జౌళిమిల్లులలో 35 కోట్ల గజాలఅదనపు ఉత్పత్తి

ప్రభుత్వం అనుమతించగలదని వాణిజ్య పరిశ్రమలమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 18

బట్టలమిల్లులవారు 35 కోట్ల గజాలబట్టను ఎగుమతి చేసుకొనడానికి వీలుగా మిల్లుల ఉత్పత్తిని పెంచుకొనడానికి భారత ప్రభుత్వం అనుమతించ నిశ్చయించిందని వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రకటించారు.

మిల్లులో 14,600 అదనపు మగ్గాలను నెలకొల్పడంద్వారా ఈ అదనపు బట్ట ఉత్పత్తి కాగలదని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో చేనేత మరమగ్గాలరంగంలో సాధించవలసిన ఉత్పత్తిని గురించి కూడా ఆయన ప్రకటించారు. ఈ వివరాలన్నింటినీ ఆయన నేడోక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

దేశంలో వాడకానికి తలకు పద్దెనిమిన్నర గజాల చొప్పున అదనంగా ఇంకా 170 కోట్ల గజాలబట్ట అవసరమౌతుందన్నారు. అలాగే విదేశాలకు ఎగుమతి చేయడంకోసం నూరుకోట్ల గజాలబట్ట అదనంగా ఉత్పత్తి కావాలన్నారు

ఇందులో చేనేత పరిశ్రమకు మిల్లు నూలు బట్టలు 70 కోట్ల గజాలూ, నూలు ఉత్పత్తికాకపోతే సగటు బట్ట అంబర్ చర్కా నూలుతో నేసే బట్టలు 20 కోట్ల గజాలూ కేటాయించవచ్చునన్నారు. కాగా చేనేత పరిశ్రమలో మరమగ్గాలను ప్రవేశపెట్టాలన్నారు.

ఇలా కేటాయించగా ఇంకా 25 కోట్ల గజాల బట్ట కేటాయింపుకోసం మిగిలి వుంటుందనీ, మన్నుండు ఏర్పడే పరిస్థితులను బట్టి దీన్ని దేనికి కేటాయించాలో అప్పుడాలో చిస్తామనీ ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం ప్రభుత్వం 17 వేల అంబర్ చర్కాలను వాడకంలోకి తేవాలను కొంటోందని ఆయన అన్నారు. వీటి ఉత్పత్తి 30 కోట్ల గజాలదండగలదని గరిష్టపరిమితి కట్టామనీ, అది అంతకు మించడం సాధ్యం కాకపోవచ్చునని అన్నారు.

అంబర్ చర్కాలవల్ల ఈ పరిమితిలో కోట్ల గజాలు తయారుకావడంలో పెద్ద చిక్కేమీ ఉండబోదన్నారు.

1956 జూన్ 19 మంగళవారం
దుర్ముఖినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ
ద్వాదశి పూర్తి
స్వాతి ప. 1-59

విశాలాంధ్ర

మంగళవారం 19-6-56

విశాఖపట్టణం రేవు

"మద్రాసు రేవులో వివరీతమైన రద్దీవున్నది. ఈ వ్యాపారాన్ని విశాఖపట్టణం వంటి ఇతర రేవులకు మళ్ళించడానికి వ్యాపారస్తులు తోడ్పడాలి"అని ఎగుమతి దిగుమతుల చీఫ్ కంట్రోలరు కర్నూలులో ఒక పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

విశాఖపట్టణం రేవును వృద్ధిచేసి, వ్యాపారస్తులకు సౌకర్యాలు కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా అనే ప్రశ్న ఈ సందర్భంలో సహజంగా వస్తుంది.

భారతదేశానికిగల ప్రధాన రేవు కేంద్రాలు ఆరు. అవి కలకత్తా, విశాఖపట్టణం, మద్రాసు, కొచ్చిన్, బొంబాయి, కాండ్లా రేవులు. రెండవ ప్రణాళికలో ప్రభుత్వం రేవు కేంద్రాల అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ, మొదటి ప్రణాళికలో ప్రారంభించబడిన పథకాలను పూర్తి చేయటం, రెండవ ప్రణాళికలో జరిగే ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా ఆ సౌకర్యాలను ఆధునిక పద్ధతులలో పెంపుచేయటం తమకర్తవ్యమని తెలియజేసింది కాని వివరాలను పరిశీలిస్తే, ఇతర ఐదు రేవుల అభివృద్ధికి మాత్రమే ప్రభుత్వం పథకాలు వేస్తున్నదనీ, విశాఖరేవు అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని బోధపడగలదు.

పశ్చిమ తీరంలో కొత్తగా కాండ్లా రేవును మేజరుపోర్టుగా అభివృద్ధిచేయాలనీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచ్చిన్ రేవులలో కొత్త వార్ఫులను, బెర్తులను నిర్మించాలనీ ప్రథమ ప్రణాళిక నిర్దేశించింది. ఇందుకుగాను 62 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

రెండవ ప్రణాళికలో అదనంగా డాకులను, బెర్తులను, వార్ఫులను నిర్మించడానికై కలకత్తాకు 19.9 కోట్లు, బొంబాయికి 29.3 కోట్లు, మద్రాసుకు 4.92 కోట్లు, కొచ్చిన్‌కు 4 కోట్లు, కాండ్లాకు 14 కోట్లు ధనాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇతర అన్ని ప్రధాన రేవు కేంద్రాల అభివృద్ధికి ధనాన్ని కేటాయించిన ప్రభుత్వం ఒక్క విశాఖరేవును మాత్రమే మినహాయించటం పక్షపాతదృష్టి అనిపించుకోదా?

మద్రాసువంటి రేవులలో రద్దీ ఎక్కువగా ఉన్నదనీ, వచ్చే పక్షే అరటించే ప్రభుత్వం విశాఖరేవు అభివృద్ధికై ఎందుకు పూనుకోవడంలేదని మేము సూటిగా ప్రశ్నిస్తున్నాము? తాము చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టకుండా బాధ్యతఅంతా వ్యాపారస్తులదే అనట్లు, ప్రభుత్వోద్యోగులు ప్రకటనలుచేయటం భావ్యం కాదని చెప్పదలచుకున్నాము.

ఆంధ్ర తీరంలోగల ముఖ్యమైన రేవుకేంద్రం విశాఖపట్టణం. మద్రాసు, కలకత్తాలకు లేని సహజ సౌకర్యాలు విశాఖపట్టణానికి ఉన్నవి. ఇసుక మేటల తొలగింపు ప్రతిరేవును ఎదుర్కొనేగడ్డుసమస్య. సహజ సిద్ధమైన సౌకర్యాలుగల విశాఖపట్టణంలో ఈ ఇసుకమేటల తొలగింపు చాలా తేలికగా జరుగుతుందని, నిపుణులే అంగీకరిస్తున్నారు.

'గోదాములు ప్లాట్‌ఫారములు మొదలైనవాటిని వ్యాపారస్తులే నిర్మించుకోవాలని, మద్రాసువంటి రేవులలో ఈ వసతులన్నీ వ్యాపారస్తులే చేసుకొన్నార'నికూడా డిప్యూటీ కంట్రోలరు తెలియజేశారు. ప్రభుత్వం రేవు అభివృద్ధికిచేయవలసినదంతా చేస్తే, వ్యాపారస్తులు సహజంగానే వర్తకాభివృద్ధికి సహకరిస్తారు. తాము విశాఖరేవు అభివృద్ధికి ఒక దమ్మిడీ కూడా ఖర్చుచేయక, అన్నీ మీరే నిర్మించుకోండి అని ప్రభుత్వం వ్యాపారస్తులను హెచ్చరించటం ఏమాత్రం సబబుకాదు.

బొంబాయి, మద్రాసు, కలకత్తా, కొచ్చిన్ రేవులు బ్రిటిషు పరిపాలన యుగంలో ప్రభుత్వంచే అభివృద్ధి చేయబడ్డాయి. భారతదేశం స్వాతంత్ర్యంపొందిన మీదట పశ్చిమ తీరంలో కాండ్లా రేవు అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూనుకున్నది. అదేవిధంగా తూర్పుకోస్తాలో ప్రధాన రేవుపట్టణమైన విశాఖ రేవు అభివృద్ధికికూడా కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలి. రెండవ ప్రణాళికలో విశాఖ రేవు అభివృద్ధివల్ల జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించాలి. అందుకుగాను ఆంధ్ర ప్రజలందరూ ఆందోళన చేయాలి. ఆంధ్ర హైద్రాబాద్ ప్రభుత్వాలు రెండూ ఈ విషయమై తీవ్రకృషి చేయాలి.

నెహ్రూపై హిందూ మహాసభనాయకుని విమర్శ

కలకత్తా, జూన్ 17

ప్రతిపక్షాలమీద, కొన్ని పత్రికల మీద శ్రీ నెహ్రూ లేనిపోని నిందలు వేస్తున్నారంటూ హిందూ మహాసభా నాయకుడు శ్రీ యన్. సి. ఛటర్జీ నేడు విమర్శన చేశారు.

హుగ్లీలో జరిగిన ఒక సమావేశంలో శ్రీ ఛటర్జీ మాట్లాడుతూ ఇంకా ఇలాఅన్నారు.

"విదేశీయుల ప్రయోజనాలకనుగుణ్యంగా దేశంలో కొందరు భాషా సమస్య పేరుతో ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని రోహతక్‌లో నెహ్రూ అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం పంజాబు, బెంగాల్ మహారాష్ట్ర సమస్యలను పరిష్కరించడంలో విఫలమయింది. ప్రధాని నెహ్రూవంటి బాధ్యతగల స్థానంలో ఉన్నవారు ఈ విధంగా మాట్లాడటం తగదు. పత్రికలపై నిందలు వేయతగదు.

కొన్ని పత్రికలకు ఇతర దేశాల నుండి డబ్బువస్తూంటేనూ, అవిజాతీయ వ్యతిరేక ప్రచారం చేస్తూంటేను హోంశాఖా మంత్రి ఏమి చేస్తున్నారు?

మహాపంజాబు సమితిని, మహారాష్ట్రులను అభివృద్ధి నిరోధకులని, కులతత్వ వాదులని నిందించడం తమ తప్పులను కప్పిపెట్టుకోడానికే తప్ప మరేమీకాదు. మహాపంజాబు, వాదులు రాష్ట్రులకమిషన్ సూచనలను అమలు జరపాలనే కోరుతున్నారు. అశాలీలతో చప్పాలు కాని అధిష్టాన వర్గం పంజాబులోని హిందువుల పక్షాన నిలిచి మాట్లాడలేదు.

బెంగాల్ - బీహారులిల్లులోకూడా అనేక లోపాలు ఉన్నాయి.

పాకిస్తాన్ సుమారు 40 లక్షలమంది హిందువులను గెంటివేసింది అమెరికా సహాయంతో ఆయుధాలను సేకరిస్తోంది దేశంలో ప్రజలందరు ఐక్యమయితే తప్ప ముందుముందు దేశానికి ప్రమాదం తప్పదు.

పార్లమెంటరీ ప్రజాస్వామికం

మొత్తంమీద మంచి వ్యవస్థని నెహ్రూ అభిప్రాయం

నరోరా, జూన్ 16

పార్లమెంటరీ ప్రజాస్వామిక విధానం మొత్తంమీద మంచివ్యవస్థని నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ అన్నారు.

నియంతృత్వ విధానంలో అభివృద్ధి వేగంగా జరిగినట్లు కనపడవచ్చునుగాని, దానివలన వ్యక్తిస్వేచ్ఛ అణచివేతకుబడుతుందన్నారు.

భారతీయ పరిస్థితులకు పార్లమెంటరీ ప్రజాస్వామికం సరిపడుతుందా? లేదా? దానిలో ఏవైనా మార్పులు చేయవలసి వుంటుందా అన్న ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెపుతూ ఇలా అన్నారు:

ఒకవిధంగా చూస్తే పార్లమెంటరీ ప్రజాస్వామికం వలన ఇంగ్లండ్‌లాంటి దేశాల్లో కూడా కొన్ని క్లిష్ట సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కాని నియంతృత్వ విధానంకంటె మొత్తంమీద ప్రజాస్వామిక విధానం ఉత్తమమైన విధానం.

ప్రభుత్వ ఉద్యోగులు జీతాలను గురించి అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబు చెబుతూ ప్రస్తుతం ప్రభుత్వోద్యోగులకిస్తున్న జీతాలేమీ హెచ్చుకాదన్నారు.

మహాపంజాబు వాదులపై లాఠీచార్జి

45 మంది అరెస్టు

హోషియార్‌పూర్, జూన్ 17

నేటి ఉదయం ఇక్కడ ముగ్గురు మహాపంజాబు సమితి సభ్యులను పోలీసులు అరెస్టు చేసినందుకు నిరసనగా సమితి అనుయాయులు నేడొక ఊరేగింపు తీశారు. పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు.

పంజాబు ప్రభుత్వం నేటి రాత్రి ఈ సంఘటనపై ఒక ప్రకటనచేస్తూ ఊరేగింపుదాన్లు కాళ్ళు రువ్వడంవల్ల ఏడుగురు పోలీసులు గాయపడ్డారని పేర్కొన్నారు. పోలీసులు 45 మందిని అరెస్టుచేశారు. ఇందులో 88 మందికి గాయాలు తగిలాయి.

లాఠీచార్జివల్ల 800 మందికి పైగా గాయపడ్డారని మహాపంజాబ్ సమితి వారు చెపుతున్నారు.

ఒక దేశం ఎంత బలంగావుంటే ఆ దేశ ప్రతినిధికి అంతపలుకుబడి

—ప్రధాని నెహ్రూ

దేవాయి, జూన్ 17

ఒక జాతి ప్రతినిధికి ఎంత పలుకుబడివుందో, ఎంతబలం వుందో ఆ జాతిబలాన్నిబట్టి అంచనా కడతారని ప్రధాని నెహ్రూ ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

బలీయమైన సమైక్య భారతదేశం తనవెనకగలదన్న ఆశతోనే తాను విదేశాలకు వెళ్ళిలోతున్నట్లు ఆయన చెప్పారు.

ప్రధాని నెహ్రూ ఈ వారంలోనే లండన్ కామన్వెల్త్ ప్రధానుల మహాసభలో పాల్గొనడానికి బయలుదేరుతున్నారన్న సంగతి పాఠకులకు విదితమే.

బులంద్‌షహర్ జిల్లాలోవుంది ఈ దేవాయి. ఇక్కడ జరిగిన తుఖలహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు.

దేశంలో ఐక్యత అనేదివున్నప్పుడు అంతర్జాతీయ సమావేశాలలో భారత ప్రతినిధిగా నా మాటకు తగు విలువ వుంటుంది.

ప్రజల శుభాకాంక్షలు ఒకటే చాలదు. ఇతరదేశాలకు భారత శాంతి సందేశాన్ని అందించే కార్యక్రమంలో నాకు ప్రోత్సహం కలిగించేదిగా వుండాలి ప్రజల కార్యకలాపాలు.

అంతర్జాతీయ సమావేశాలలో భారతదేశానికి ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. భారతదేశం కొన్ని ప్రాథమిక సిద్ధాంతాలకు కట్టుబడి వుండడమే ఈ ప్రత్యేకతకు కారణం. అందుకని ప్రజలు ఈ సిద్ధాంతాల ప్రచారం నడుచుకొంటూ, తమలో దృఢమైన వికసత్వాన్ని పెంపొందించుకోవాలి.

దేశం ఇప్పుడు చాలా పెద్దపనులు తలపెట్టింది. ఇతర దేశాలతో ఇచ్చిపుచ్చుకోడంవల్లా, విచ్చం ఎత్తిడంవల్లా మనం ఈపనులను నెరవేర్చగలం. ఈ స్వశక్తి, స్వీయవైశ్య సాహసాలవల్లనే దేశం ముందుకు పోగలుగుతుంది.

లోగడ భువనం స్వరాజ్యంకోసం చేసిన పోరాటమూ, ఇప్పుడు సౌభాగ్యంకోసం చేస్తున్న పోరాటమూ వాటి స్వభావాలేవేరు. కాగా రెండింటిలోను ఉమ్మడి లక్షణమొకటుంది. అదే ఐక్యత. తమ మతమేదైనా, కులమేదైనా, భాషఏదైనా, ప్రాంతమేదైనా అంతా భారత మాతపుత్రులమని భావించాలి.

గతంలో మనకున్న దౌర్బల్యకుల్లా దేశంలో ఐక్యత లేకపోవడమే. మతమూ, భాషా, ప్రాంతాల పేర్లతో ఇతరులను తప్పుదారులను పట్టించేవారున్నంత వరకు దేశ ఐక్యతకు అపాయం వుంది. కాంగ్రెసు ఆది నుంచి దేశ ఐక్యతకు పాటుపడింది. అందుకని ఇప్పుడీ అనైక్యతాధోరణాన్ని నిర్మూలించడానికివారు పాటుపడాలి.

ఇష్టంలేని నిర్ణయాన్నయినా అంగీకరించాలట

బొంబాయి, కలకత్తాలాంటి స్థానాలలో భాష విషయమై కొట్లాటలు తలెత్తాయి. ఇంకికి భారత భాషలన్నీ మనవేకదా! అలాంటప్పుడు ఏదో ఒక దానికోసం పోరాడ్డం తప్పుకాదా? ఏ ప్రాంతాన్నయినా ఒకరాష్ట్రంలో చేర్చామంటే, అది కేవలం ఆంతరంగిక పరిపాలనా సౌకర్యంకోసం అలా చేశామని తెలుసుకోవాలి. అందుకని దాన్నిగురించి ఉద్రేకపడ్డంలో అర్థం లేదు. కొరకు ఇష్టంలేని నిర్ణయాలు చేసినప్పటికీ వాటిని ప్రజాతంత్ర భావంతో ఆమోదించాలి.

కాంగ్రెసు సోషలిజాన్ని తన లక్ష్యంగా స్వీకరించింది. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే భారత పౌరులందరికీ కనీసం తిండీ, బట్టా, నివాస వసతి, వస్త్రపు లూ కావాలి. అసమానతలు పోవాలి. ఇదంతా సాధించాలంటే ఒక్క ప్రభుత్వ ఉత్తర్వులే చాలవు. ప్రజల పిచ్చిక సహకారం కూడా వుండాలి. ప్రభుత్వం చట్టాలు తేగలుగుతుంది. ఉత్తర్వులు జారీచేయగలుగుతుంది. అంతేకాని సోషలిజాన్ని మోసుకొనిరాలేదు. ఒక కార్యక్రమం సాగడానికి ఏవైనా అవరోధాలుంటే చట్టం వాటిని తొలగించగలుగుతుంది అంతేకాకుండా అంతా తమ నిరంతర కృషిమీద ఆధారపడ వలసిందే.

ప్రధాని ప్రసంగానికి ముందు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ప్రసంగిస్తూ ఇక ఇరవది సంవత్సరాలలో దేశం నిజంగా సౌభాగ్యవంతం కాగలదన్నారు. అందుకని అంతా అభివృద్ధి కార్యక్రమాలను అతి ఓపికతో నిర్వహించాలన్నారు.

భారతదేశం ఇప్పుడు పరిణామదశలో వుందనీ, కొంతమంది దీన్ని గుర్తించడం లేదనీ ఆయన అన్నారు.

కొంతమందికి ఇబ్బందులను చూసి సణగడం కేకలువేయడం అలవాటైంది అన్నారు. అలా అరవడంతోపాటు కష్టపడి పని చేయడం కూడా నేర్చుకుంటే దేశం తన లక్ష్యాన్ని చేరుకొనగలుగుతుందన్నారు.

కాంగ్రెసు అభ్యర్థుల నియామకం

నరోరా, జూన్ 17

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకం డిసెంబరు 15 నాటికి పూర్తి కాగలదని కాంగ్రెసు ఎన్నికల ఉప్యక్షు పారధి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉత్తరమండలకాంగ్రెస్ కార్యకర్తల మహాసభలో ప్రకటించారు.

నేటి సమావేశంలో ఎన్నికలపై జరాంతిక చర్చలు జరిగాయి. ఈ చర్చల సందర్భంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ ఎన్నికలు 1957 మార్చివాటికి జరుగుతుతాని చెప్పినట్లు తెలుస్తోంది.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఢేబర్ ఇలాంటి మండల కార్యకర్తల సభలు తూర్పు, పడమర, దక్షిణాలను కూడా జరపాలని తాము సంకల్పించినట్లు చెప్పారు. ఇలాంటి సభలకు ప్రధాని నెహ్రూకూడా హాజరవటానికి వీలుంటుందన్నారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీకున్హా రాయణ ప్రసంగిస్తూ జిల్లా స్థాయిగల కాంగ్రెసు కార్యకర్తలతో నెహ్రూలాంటి అగ్రనాయకులకలసి మాట్లాడిన ప్రథమ సందర్భం ఇదే నన్నారు.

పెపిలోవ్-నాజర్ చర్చలు సమాప్తి

కైరో, జూన్ 17

సోవియట్ విదేశాంగ మంత్రి డిమిత్రి పెపిలోవ్ ఈజిప్ట్ ప్రధాని కర్నల్ నాజర్‌తో జరుపుతున్న చర్చలు ముగిశాయి. చర్చల అనంతరం పెపిలోవ్ నేటి రాత్రి పత్రికల వారితో మాట్లాడుతూ "అంతా చక్కగానే సాగుతోంది" అన్నారు.

సైల్ నదిమీద అస్వాన్ డాం నిర్మాణం మున్నగు అభివృద్ధి కార్యక్రమాలకు సోవియట్ ప్రభుత్వం సహాయం చేయగలదని పెపిలోవ్ కర్నల్ నాజర్‌కు చెప్పినట్లు ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శాంతి ప్రపంచ బ్యాంకుతో ఈ విషయమై తాము సాగిస్తున్న సంప్రతింపుల పర్యవసానం కోసం కర్నల్ నాజర్ యింకా నిరీక్షిస్తున్నారని వీరంటున్నారు. అందుకని అక్కడనుంచి జవాబు వచ్చే వరకూ ఆయన పెపిలోవ్‌కు మాట ఏమీ ఇవ్వబోరని వీరూహిస్తున్నారు. ప్రపంచ బ్యాంకు డైరెక్టరు యూజీనీ బ్లాక్ వాషింగ్టన్‌నుంచి ఇక్కడకు ఎల్లుండి వస్తున్నారు.

పెపిలోవ్ ఈజిప్ట్ పర్యటన ముగిసిన తర్వాత శుక్రవారంనాడు వీరుభయులూ మరొకసారిసమావేశమౌతారు అప్పుడు ఒక సంయుక్త ప్రకటనను తయారుచేస్తారు.

సూయజ్ కాలువ మండలంనుంచి బ్రిటిష్‌సేనల ఉపసంహరణ సూచకంగా ఇక్కడ జరుగనున్న ఉత్సవాలలో పాల్గొనడంకోసం పెపిలోవ్ నిన్న మాస్కో నుంచి విమానంలో వచ్చారు.

రేపు కైరో సమీపానగల బెర్న్ష్‌లో పెపిలోవ్ ఒక ఉపన్యాసం ఇస్తారని ఇక్కడిసోవియట్ రాయబార కార్యాలయవర్గాలు తెలుపుతున్నాయి.

'ఈజిప్ట్ ఏకూటంలోనూ చేరబోదు'

మాస్కోలో ఈజిప్ట్ రాయబారి రేడియో ప్రసంగం

లండన్, జూన్ 17

మాస్కోలోని ఈజిప్ట్ రాయబారి సయ్యద్ మహమ్మద్ అవాదుల్ కాని నేడిక్కడ ఒకరేడియో టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఈజిప్ట్ ఏ సైనిక కూటంలోనూ చేరబోదని చెప్పారు.

ఈజిప్ట్ సామ్రాజ్యవాద నిగళాలనుంచి విముక్తిమైందనీ, తిరిగి అదే రూపంలో వచ్చినా సహించబోదనీ ఆయన అన్నారు. సామ్రాజ్యవాదులు సాగిస్తున్న కొత్త కుట్రలను భగ్నం చేయడానికి ఈజిప్ట్ పోరాటం సాగిస్తుందనీ, సైనిక సంఘాలలోనూ, కూటాలలోనూ చేరబోదనీ అన్నారు.

సోవియట్ విదేశాంగ విధానానికి మార్గదర్శకంగావున్న మూలసూత్రాలే ఈజిప్ట్ విదేశాంగ నీతికికూడా మార్గదర్శకాలని ఆయన అన్నారు.

అణుశక్తి శాంతియుత ప్రయోజనాల విషయంలో సోవియట్ యూనియన్ ఈజిప్ట్‌కు సహాయం చేస్తోందనీ, సోవియట్ రేడియో సాంస్కృతిక సంబంధాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతూందనీ ఆయన చెప్పారు. ఇదంతా తొలి అడుగు మాత్రమేననీ, ముందు ముందు సన్నిహిత సహకారం బాగా పెంపొందుతుందనీ అన్నారు.

సోవియట్ విదేశాంగమంత్రి పెపిలోవ్‌కి ఈజిప్ట్ స్వాగతం ఇచ్చిందనీ, సోవియట్ యూనియన్‌తో మైత్రికి ఈజిప్ట్ ప్రజలెంత విలువ ఇస్తున్నారో, ఆ మైత్రిని చూసి వారెంత గర్విస్తున్నారో ఆయన స్వయంగా చూడగలరనీ అన్నారు.

గ్వాలియర్, జూన్ 17

దోపిడీకి ప్రఖ్యాతిపొందిన మాన్‌సింగ్ ముఠా నిన్నటిదినం గోహూపూర్ శత్రు సిపాయి రణ్‌బహదూర్‌సింగ్‌ను కాల్చి చంపివేసింది. మరొక హెడ్ కానిస్టేబుల్‌ను గాయపరచింది. ఈ ఘర్షణలో దోపిడీ ముఠాకు చెందిన ఒకడు గాయపడ్డాడు. వానిని దోపిడీ ముఠావారు ఎత్తుకుపోయారు.

వియత్నాం ఎన్నికల సమస్య

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో చర్చకురావచ్చు

లండన్, జూన్ 17

ఇండోచైనా మహాసభను మళ్ళీ సమావేశ పరచాలనే సూచన, కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం ఎదుట చర్చకు వచ్చే ముఖ్యమైన సమస్యలలో ఒకటిగా వుండవచ్చునని బ్రిటిష్ వర్గాలవారు భావిస్తున్నారు.

వియత్నాం ఎన్నికలపై జూన్ ప్రథమార్థభాగంలో దక్షిణ వియత్నాంలో సంప్రతింపులు జరపాలని సూచిస్తూ ఉత్తరవియత్నాం ప్రభుత్వం జూన్ 4 వ తేదీన బ్రిటన్, సోవియట్‌లకు లేఖలు పంపింది. ఈ సంప్రతింపులు జరగకపోతే, మళ్ళీ ఇదివరలో జెనీవాలో జరిగిన విధంగా ఇండోచైనా మహాసభను జరపాలని, కోరుతూ నన్నది.

జెనీవా మహాసభ ఒప్పందాల ప్రకారం, ఉభయ వియత్నాం ప్రభుత్వాలు సంప్రదించుకొని, వచ్చే జూలైలో దేశమంతటా జనరల్ ఎన్నికలకు ఏర్పాటు చేయవలసివుంది.

ఉత్తర వియత్నాం విజ్ఞప్తికి దక్షిణ వియత్నాం ఇంతవరకు జవాబు పంపలేదు. అందుచేత తిరిగి ఇండోచైనా మహాసభను పిలవాలని బ్రిటన్, సోవియట్ ప్రభుత్వాలకు ఉత్తర వియత్నాం త్వరలో విజ్ఞప్తి చేయవచ్చుననుకుంటున్నారు. ఈ విజ్ఞప్తి కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశానికి ముందే రావచ్చు ననుకుంటున్నారు.

మాస్కోలో రాధాకృష్ణన్ కార్యక్రమం

లెనిన్, స్టాలిన్‌ల సమాధికి పుష్పాంజలి

మాస్కో, జూన్ 17

భారత ఉపాధ్యక్షుడు డాక్టరు రాధాకృష్ణన్ ఈరోజు లెనిన్, స్టాలిన్‌ల సమాధినిదర్శించి, పుష్పాంజలివిచ్చారు.

అంతకు ముందు రాధాకృష్ణన్ మాస్కోకి 70 మైళ్ళదూరంలో ఉన్న చిన్న అణుశక్తి ఉత్పత్తి కేంద్రాన్ని చూచి వచ్చారు వారక్కడ రెండు గంటలు గడిపారు.

లెనిన్ - స్టాలిన్‌ల సమాధిని దర్శించిన తరువాత ఆయన మాస్కోశివారుల్లోఉన్న వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనకేంద్రాన్ని తిలకించారు.

సాయంత్రం శాసన బోల్షాయ్ నాటకశాలలో ఒపేరా చూశారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో టెలిగ్రాఫ్ సౌకర్యాలు

ఎన్నికలు, జూన్ 17

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశమంతటా 1400 టెలిగ్రాఫ్ ఆఫీసులను నెలకొల్పడానికి ఏర్పాటు చేశామని మద్రాసు పోస్టు మాస్టర్ జనరల్ అన్నారు. టెలిగ్రాఫ్ ఆఫీసుపెట్టడానికి అయిదువేల జనసంఖ్యను మించిన గ్రామం ఉండాలని అన్నారు.

చైనాలో సమిష్టి వ్యవసాయక్షేత్రాల నిర్మాణం

మొదట వేసుకున్న అంచనాలను మించి రైతులు కనబరుస్తున్న ఉత్సాహం

పెకింగ్, జూన్ 17

చైనా వ్యవసాయ రంగంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణం అందరి ఊహలను మించిపోయి సాగుతూంది. ఈ విషయంలో నాయకులు, ప్రణాళికా రచయితలూ తాము మొదట వేసుకున్న అంచనాలు ఎక్కువేమో అని అనుకున్నారు. ఆచరణలోకి వచ్చేసరికి రైతు కుటుంబాలు ఈ సమిష్టీకరణపట్ల కనబరచిన ఉత్సాహమూ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణంలో కనబడుతూన్న ఉధృతమూ ఆ అంచనాలను కూడా మించిపోయింది.

పై స్థాయి సహకార వ్యవసాయ క్షేత్రాలు (సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు) దేశమంతటా జోరుగా విస్తరిస్తున్నాయి. దేశంలో 12 కోట్ల రైతు కుటుంబాలు ఉన్నాయని అంచనా. వీటిలోనూరింట ర్రేవంతులు ఇప్పటికప్పుడే ఈ సమిష్టిక్షేత్రాల్లో చేరాయి. వచ్చే సంవత్సరం వసంత రుతువు వాటికి ఈసంఖ్య నూరింట 90 వంతులను మించడం ఖాయమని అనుకుంటున్నారు. అంటే జనవరిలోతయారయిన ప్రణాళికలో ఈ విషయమై పేర్కొన్న లక్ష్యం నిర్ణీత వ్యవధికన్నాకనీసం సద్దనిమిది మాసాలు ముందుగానే నెరవేరుతుందన్నమాట

1957 నాటికి వ్యవసాయ ఉత్పత్తిని 2½ రెట్లు పెంచాలని చైనా ప్రణాళిక లక్ష్యం. ఈ లక్ష్యసాధనకు సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణం ఒక ప్రధానాంశం. దేశపు వర్తక, పారిశ్రామిక అవసరాలకూ, యేడాది కేడాది పెరుగుతూన్న జనసంఖ్య అవసరాలకూ ఈ ఉత్పత్తి పెరుగుదల అత్యవసరం.

భూమిని ఇంకా ఎక్కువ ఫలప్రదంగా వినియోగించుకోవలసిందుకూ, మేలురకపు విత్తనాలను విస్తృతంగా ఉపయోగించుకోవలసిందుకూ, ఎరువులను చక్కగా వినియోగించుకోవలసిందుకూ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణం వల్ల వీలుకలుగుతుందని ప్రభుత్వాధికారులు స్పష్టంచేస్తున్నారు.

అన్నిటికన్నా ముఖ్యంగా మనుష్య సంపదను పొదుపుగా, అత్యంత ఉపయోగకరంగా వినియోగించుకోడానికి అవకాశం కలుగుతుంది. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికీ, కాలువలు, మోటలు త్వవడానికీ, వరద నివారణ నిర్మాణాలకూ, అడవులను నాటడం, బంజర్లను సాగుకి తేవడం మొదలయిన వాటికి మునుపటికన్నా ఇంకా ఎక్కువమంది పనివారు దొరకగలరని అనుకుంటున్నారు.

అల్జీరియాలో ఫ్రాన్స్ కోరుతున్నది శాంతేనట

ఫ్రెంచి ప్రధాని ధోరణి

వార్సోబస్, జూన్ 17

అల్జీరియా స్వాతంత్ర్య వాదులపై 19 మాసాలుగా ఫ్రెంచి ప్రభుత్వం సాగిస్తున్న యుద్ధం ఫలితంగా, గత రెండు మాసాల్లో అక్కడి పరిస్థితి పూర్తి వాచ్యబడిందని ఫ్రెంచి ప్రధాని మైమోలే దక్షిణ ఫ్రాన్స్‌లోని వార్సోబస్‌లో ప్రసంగిస్తూ అన్నారు. (అల్జీరియాలోని 15 వేలమంది స్వాతంత్ర్య సైనికులను ఎదుర్కోడానికి అదివరకున్న రెండు లక్షలమంది ఫ్రెంచి సైనికులు అ చాలడంలేదనీ, ఇంకా ఎక్కువ సైనికులను పంపమనీ అల్జీరియాలోని ఫ్రెంచి పాలనాధికారి యిచ్చిన మేరకు ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరిన విషయం పాఠకులకు తెలిసినదే.)

అల్జీరియాలో శాంతి స్థాపనకై ఫ్రెంచి ప్రభుత్వం హృదయ పూర్వకంగా పాంచిస్తున్నదనేందుకు ఏలాంటి సందేహమూలేదని మైమోలే చెప్తున్నారు.

అల్జీరియా యుద్ధవిరమణకుఫ్రెంచి ప్రభుత్వం కృషి ప్రారంభించిందట. వ్యక్తిగతంగా నేరాలు చేయనివారు లోనే హామీలన్నిటినీ ఇవ్వడానికి తాము సిద్ధమేనన్నారు.

అల్జీరియాలో యుద్ధంకోసం రిజర్వుసైనికులను సమీకరించడంవల్ల అనేక ఫ్రెంచి కుటుంబాలకు ఇబ్బంది కలిగినమాట నిజమే అని ఒప్పుకొన్నారు. అయితే కొన్ని రాజకీయపార్టీలవారుతమ ఇబ్బందుల్ని తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోవాలని ఆలోచించి, వాటి ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజల్ని హెచ్చరించారు.

ఫ్రెంచి అధ్యక్షుని వైఖరి

ఫ్రెంచి ప్రజలందరూ నడుం బిగించి అల్జీరియా'రక్షణ'కు పూనుకోవాలని ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు రెనికోటీ నేడు వెర్డున్‌లో ప్రసంగిస్తూ అన్నారు.

మొదటి ప్రపంచ యుద్ధంలో వెర్డున్‌వద్దగల ఒకటిన్నర లక్షమంది సైనికులు చనిపోయారు. ఆ దెబ్బతోనే ఆ యుద్ధంలో ఫ్రాన్స్ ఓడిపోయింది.

కంచుకాగడా

భాషారాష్ట్రాలకు రాజాజీ ఎదురీత

'తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డబేర' మంటారు. అల్లాగే లోకమంతా పనికిరాదంటున్నా స్వీయాభిప్రాయాలను నెగ్గించుకోవాలనిప్రయత్నించడం, వాటిని జనంపై రుద్దాలని శాపత్రయపడటం దురహంకారమున్న వ్యక్తుల నైజం.

రాజాజీ భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణానికి వ్యతిరేకి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆఖరి నిమిషంవరకు వారలా ఎదిరించారో మనకందరకూ తెలుసు.

భారతదేశమంతా ఐదు పెద్ద రాష్ట్రాలుగా వుండాలనీ, లేదా కేంద్ర ప్రభుత్వమే సర్వాధికారాలూ స్వీకరించి, జిల్లాకొక సమర్థుడైన అధికారిని నియమించి, పరిపాలన సాగించాలనీ ఆయన వాదన. అప్పుడు సంకుచిత కులతత్వాలకు, ప్రాంతీయ దురభిమానాలకుతావుండదని శ్రీవారిభిప్రాయం

ఐతే రాజాజీ హితోపదేశాలను జన సామాన్యం ఖాతరు చేయలేదు తీవ్రాందోళనచేసి, భాషా రాష్ట్ర నిర్మాణాన్ని ప్రభుత్వంచేత ఒప్పించగలిగారు. బొంబాయి నగరం, సరిహద్దుల నిర్ణయంవంటి మిగిలి వున్న సమస్యలపై ఇంకా ఆందోళనసాగించుతున్నారు.

ఈ వాస్తవ పరిస్థితిని గుర్తించడానికి రాజాజీ సిద్ధంగా లేరు. బొంబాయి నగరంలో జరిగిన సంఘటనలను ప్రధాని నెహ్రూ తీవ్రంగా నిరసించడంలో రాజాజీకి మరొక అర్థం కలుగుతాయి. వారంటున్నారుకదా -

"బొంబాయినగరం కేంద్రప్రభుత్వ ప్రత్యక్ష పాలనక్రింద వుండటానికీ, వి

ద్వితీయ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి

ప్రభుత్వరంగంలో 120 లక్షల టన్నులు

న్యూఢిల్లీ, జూన్ 16

ద్వితీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగంలో అదనంగా 1 కోటి 20 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయదలిచారు. ఈ ఉత్పత్తి ప్రధానంగా బీహార్, మధ్యప్రదేశ్, హైద్రాబాద్ బొగ్గుగనులకుండి జరుగుతుంది.

ఇందులో 40 లక్షల టన్నులు మధ్యప్రదేశ్‌లో, 30 లక్షల టన్నులు మధ్య ఇండియాలో, 25 లక్షల, టన్నులు బీహార్‌లో, మిగతా సింగరేణిలో, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న బొగ్గుగనులలో ఉత్పత్తి అవుతుంది.

ప్రయివేట్ రంగంలో కోటిటన్నుల బొగ్గు అదనంగా ఉత్పత్తి చేస్తారు. ఇందులో రాణీగంజ్‌లో 57 లక్షల టన్నులు, ఝారియాలో 82½ లక్షలు కరన్‌పూరాలో 50 లక్షల టన్నులు, కేంద్ర ఇండియా గనుల్లో 50 లక్షల టన్నులఉత్పత్తిఅవుతుంది.

1955 లో మన దేశంలో 3 కోట్ల 80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. ఇందులో ప్రధాన భాగం ప్రయివేట్ రంగం నుండే.

ప్రభుత్వ రంగంలో అదనంగా 1 కోటి 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడానికి 60 కోట్ల రూపాయలు పెట్టుబడి అవసర మవుతుంది. ప్రస్తుతానికి 40 కోట్ల రూపాయలు కేటాయించ బడింది.

సాంకేతిక సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికై, ఒక పథకం తయారు చేయబడింది. మధ్య ప్రదేశ్, బీహార్, ఒరిస్సాలలో కాలంగు శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి.

విజయవాడలో అగ్గిపెట్టెల పరిశ్రమ

త్వరలో పనిపారంభం

విజయవాడ, జూన్ 17

విజయవాడ దుర్గాపురంలో అగ్గిపెట్టెల పరిశ్రమకు 18-12-55 తేదీన కేంద్ర సంక్షేమ సహాధ్యక్షులు శ్రీమతి గుమ్మడిదల దుర్గాబాయమ్మగారు ప్రారంభోత్సవం చేసిన విషయం పాఠకులకు తెలిసినదే.

నిన్న దుర్గాపురంలో జరిగిన సమావేశానికి దక్షిణ ప్రాంతపు లఘు పరిశ్రమల సహాయసంస్థ డైరెక్టరు శ్రీ పి. గోవిందమీనన్ అధ్యక్షత వహించారు. శ్రీల సంక్షేమ శాఖోద్యోగులు కుమారి జమునాబాయి, శ్రీమతి వి సి కృష్ణారావు, పరిశ్రమల సహాయ డైరెక్టరు మవులానా, కోఆపరేటివ్ సొసైటీ డిప్యూటీ రిజిస్ట్రారు తదితర ప్రముఖుల హాజరయారు. యీ పరిశ్రమను నడుపుటకు మొదటి మూడు నెలలకు కాలసిన ఖర్చులను మంజూరు చేశారు. 20 వేల రూపాయల ఖర్చుకాగలదని అంచనా వేయబడింది. మధ్యతరగతికి చెందిన 150 మంది స్త్రీలకు వెంటనే అగ్గిపెట్టెల తయారీలో ట్రయినింగు యిచ్చుటకు నిర్ణయించారు. ట్రయినింగు సమయంలోకూడా ఒక్కొక్క స్త్రీకి రోజుకు 0-6-0 చొప్పున వేతనం యివ్వబడుతుంది.

ఈ సంస్థ కార్యకలాపాలు నడుపుటకై యీ క్రింది వారిని ఎన్నుకోవడమైనది. అధ్యక్షులు: శ్రీమతి ఎ. ఏ. కృష్ణారావు బి. ఏ. (ఆంధ్ర రాష్ట్ర సంక్షేమ సలహా సంఘం అధ్యక్షులు), కార్యదర్శి శ్రీ యం. మవులానా బి యి. (పరిశ్రమల, వాణిజ్య అసిస్టెంటు డైరెక్టరు, విజయవాడ), కో-ఆపరేటివ్ సంస్థల రిజిస్ట్రారు, శ్రీ యం. యస్. మూర్తి,

దేవుడిచ్చిన వరం త్రోసివేసిన పూజారి

నిజామాబాదు కలక్టరు వింత చర్య

నిజామాబాదు, జూన్ 14

నిజామాబాదు జిల్లా బాన్సువాడా తాలూకా బొప్పాసపల్లికి చెందిన బంజరు భూములపై సాగుదార్లకు పట్టా హక్కులు కల్పించాల్సిందిగా హైద్రాబాదు రెవెన్యూ, ఉపమంత్రి ఇచ్చిన తాఖీదును జిల్లా కలక్టరు త్రోసివేసి సాగుదార్లను బేదఖలు చేయ పూనుకున్నట్లు, దీనికి జాయింగా 5 గురు బంజరు రైతులను పోలీసులు ఈనెల 11 వ తేదీన అరెస్టు చేసినట్లు ఇచ్చటికి తెలియవచ్చింది.

బొప్పాసపల్లి 'చేచిరాగ్' గ్రామం ప్రభుత్వానికి చెంది నియపయోగంగా పడివున్న భూమి ఇచ్చట సుమారు 600 ఎకరాలుంది. ఈ భూముల ప్రక్కనుంచే నిజాంసాగర్ మెయిన్ కెనాల్ ప్రవహిస్తుంది. దశాబ్దానికిపూర్వం నిజాం ప్రభుత్వం ఈ భూములు సాగుచేసుకునేందుకు ముస్లింశరణార్థులకు యిస్తూరు 17 వేల తక్కాయీ కూడాయిచ్చింది. వారు తక్కాయీ డబ్బు తీసుకొని, భూమివదలి వెళ్ళిపోయారు. బాటినుండి ఈ భూములు పడావుగా వున్నాయి.

పోలీసుచర్య అనంతరం చుట్టుపట్ల గ్రామాలకుచెందిన 125 కుటుంబాల వీరలు ఈ భూమిని చదునుచేసి, పెట్టుపుట్టకొట్టి సాగుచేసుకుంటున్నారు. ఇండ్లుకూడా వేసుకున్నారు. పట్టా హక్కులు కల్పించాల్సిందిగా వై అధికార్లకు, రెవెన్యూ ఉపమంత్రికి విజ్ఞప్తులు పంపుకున్నారు. రెవెన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డిగారు ఇటీవల నిజామాబాద్ వచ్చినప్పుడు రైతుల విజ్ఞప్తి చేసుకున్నారు. రైతుల సమక్షంలో రెవెన్యూమంత్రి సాగుదార్లకు పట్టాహక్కులు కల్పించాల్సిందిగా కలెక్టరుకు చెప్పారు.

రెవెన్యూమంత్రి నిజామాబాదు పాలిమేరలు దాటిన మరుసటి రోజు నుంచే అధికార్లు సాగుదార్లపై నిర్బంధం హెచ్చించారు. భూములనుంచి బేదఖలు కాకపోతే ఇండ్లు తగులబెడ్తామని బెదరిస్తూ వచ్చారు. ఈ నెలలో డిప్యూటీ కలెక్టరు ఒక ఫర్మానా జారీచేస్తూ 31 వ తేదీ వరకల్లా భూములనుంచి బేదఖలు కాకపోతే ప్రభుత్వం స్వయంగా జోక్యం కల్గించుకొని బేదఖలుచేస్తుందని రైతులను హెచ్చరించారు. కాని తమరక్తం ధారపోసిన ఈ భూములనుంచి రైతులు బేదఖలుకాలేదు. తత్ఫలితంగా పోలీసులు ఈ నెల 11 వ తేదీన అయిదుగురు రైతులను అరెస్టుచేశారు.

ఈ సందర్భంలో నిజామాబాదు జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పోలయ్యగారు ఒక ప్రకటన చేస్తూ ఉద్యోగుల చర్యలను తీవ్రంగా నిరసించారు. సాగుదార్లకు పట్టాహక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. (వి. వి.)

ఇండియాలో చైనా ఫుట్‌బాల్ జట్టు

న్యూఢిల్లీ, జూన్ 17

చైనా ఒలింపిక్ ఫుట్‌బాల్ జట్టు భారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ జట్టును 1-0 గోల్సుతో నేడు ఓడించింది. ఇంతటితో మనదేశంలో చైనా జట్టు కార్యక్రమం పూర్తి అయింది. ఈ ఆటకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ఢిల్లీలో చైనా రాయబారి హాజరైనారు. సుమారు 25,000 మంది జనం ఈ ఆటని చూచారు.

కుమారి జమునాబాయి, శ్రీమతి టి జానకమ్మ, శ్రీ పి. గోవింద మీనన్ గార్లు సభ్యులుగా వుంటారు.

వెలువడింది!

తెలంగాణా రచయితలసంఘ ప్రచురణ

పెన్నెటిపాట

(కావ్యం)

రచన: విద్వాన్ విశ్వం

పేజీలు: వెల: రు. 1-8-0

సోల్ డిస్ట్రిబ్యూటర్సు.

విశాలాంధ్ర ప్రచురణాలయం

లకింగవారపేట వస్త్రు, విజయవాడ2

హైవేస్ శాఖలో 600 మేస్త్రీల తొలగింపు

ఆపుచేయాలని ఉపముఖ్య మంత్రికి హైవేస్ యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 17

హైవేస్ శాఖనుండి దాదాపు 600 మంది మేస్త్రీలను తొలగించాలనే యత్నాలను విరమించుకొని గ్రాంట్సు పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రా హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీ యస్. విశ్వనాథంగార్లు ఇక్కడ ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో క్రింది విషయాలు పేర్కొన్నారు.

ప్రభుత్వం 'పెట్టే సూపర్ విజన్ ఛార్జెస్' గ్రాంటు తగ్గించడంవల్ల యీ రిట్రెంచిమెంటు సంభవించిందనీ, లక్షలాది నిరుద్యోగులకు పని కల్పిస్తామని చెప్పే 2 వ పంచవర్ష ప్రణాళిక సూత్రాలకే యిది విరుద్ధమని ఈ తగ్గింపులో ఎనిమిది సంవత్సరాలకుపైబడ్డ కర్మికులవారుకూడా వున్నారనీ, ఇన్ని కుటుంబాలను, నిరుద్యోగం ప్రబలంగా వున్న యీ రోజుల్లో ఆకలిమంటలకు గురిచేయడం సరియైన పనికాదనవివరించారు.

ప్రస్తుత కనీస సంఖ్యతోనే డిపార్టుమెంటు నడుస్తోందనీ, యిపుడున్నవారితోనే జరుగుతున్న పని తగినభి సరిగా చేయలేకపోతున్నామని కొందరు యింజనీర్లు అభిప్రాయపడుతున్నారనీ, యింతేకాక్రంకూడా లేకపోతే కంట్రాక్టర్లు చేయించే పని మరీ అధ్వాన్నంగా వుండి రోడ్లపై ఖర్చు పెట్టిన డబ్బు వృథాపాలు చేసినట్లు అవుతుందని తెలియజేశారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక జరుగుతున్నప్రదేశం కాబట్టి చక్కని రహదారుల నిర్మాణం, పోషణ అవసరమని స్పష్టంచేయబడ్డది. అందువల్ల గ్రాంటు పునరుద్ధరించి రిట్రెంచిమెంటు ఆపు చేయమని కోరారు.

డిప్యూటీ ముఖ్యమంత్రిగారు యీ గ్రాంటుకోత కేంద్రప్రభుత్వ ఆదేశానుసారం జరిగిందనీ కాబట్టి యీ విషయంలో తామేమీ చేయలేమనీ యీ తొలగించబడ్డవారికి యితర శాఖలలో పనులు కల్పించడానికి ప్రయత్నిస్తామనీ తెల్పారు. పి. డబ్ల్యు. డ. శాఖ కార్యదర్శి అన్నిశాఖల యింజనీర్లకు, తమకు కావలసిన మేస్త్రీల నిమిత్తం హైవేస్ చీఫ్ యింజనీరును సంప్రదించమని ఆర్డర్లు పంపుతున్నామన్నారు. హైవేస్ చీఫ్ యింజనీరు శ్రీ దురానీగారినికూడా రాయబాయలు చూశారు.

ప్రధాన కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జూన్ 18

ఆంధ్ర హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోక్యభిట్ల సత్యనారాయణగారు ఇలా ప్రకటిస్తున్నారు.

ప్రస్తుతం నాగార్జునసాగర్ కాలవల త్రవ్వకం డివిజన్‌లో సుమారు 150 మంది మేస్త్రీలు అవసరముంటారని తెలుస్తోంది. అందువల్ల అచటికి వెళ్ళగోరువారు నాగార్జునసాగర్ అడిషనల్ చీఫ్ ఇంజనీరు విజయవాడకు అప్లికేషన్లు పంపుకొని దాని కాపీ ఆంధ్ర హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్‌కు పంపాలనీ, అలాగేస్థానికంగా పి. డబ్ల్యు. శాఖ చేయిస్తున్న ఏ పనులకైనా దరఖాస్తు పెట్టుకొని దాని కాపీఒకటి యూనియన్ ఆఫీసుకుపంపాలనీ కోరుతున్నాను.

పల్లమాను

గుంటూరు జిల్లా పల్లమాను గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యీనెల 9 న పెద్దబహిరంగ సభ జరిగింది. సాయంత్రం భ్యాండు వాయిద్యాలతో ఎర్రజెండాను ఊరేగింపుజరిపి జెండా ప్రతిష్టాపన చేసారు.

రాత్రి జరిగిన బహిరంగసభకు జిల్లా కమ్యూనిస్టు కమిటీ సెక్రటేరియట్ సభ్యులు శ్రీబెల్లంకొండ వీరయ్యగారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ మందేపిచ్చయగార్యు భారతకమ్యూనిస్టుపార్టీ విధానాలను గురించి ఉపన్యసించారు. అధ్యక్షులు ఆంధ్ర ఎన్నికల తరువాతి దేశంలో జరిగిన కొన్ని ముఖ్య ఘటనలను వివరించారు. తరువాత నాజరు శరణంవారు 'పల్నాటియుద్ధం' బుర్రకథ చెప్పారు. సభకు నాలుగువేల మంది హాజరయ్యారు.

లాం ఫారం కూలీల ఇబ్బందులు

సెలవులులేకుండఎక్కువగంటల పని; మేనేజరు అక్రమాలు

తాడికొండ, జూన్ 16

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ ఆర్. సి. హెచ్. వెంకయ్యగారు గుంటూరుజిల్లా లాం అగ్రికల్చరల్ ఫారం కార్మికుల ఇబ్బందులను గురించి ఇలా వ్రాస్తున్నారు

ఫారం విస్తీర్ణం 350 ఎకరాలు. ఇందులో బీడు 150 ఎకరాలు, తక్కినది పంటలకు అనువైన భూమి. ఇక్కడ 250 కుటుంబాలు వున్నాయి. కూలీలు మొత్తం 130 మంది వున్నారు. ఇందులో 20 మంది పర్మనెంటు పనివారు. కుటుంబాలవద్ద 40 మంది, హాలంవద్ద 70 మంది పని చేస్తారు.

ప్రభుత్వ చట్టాలనుకూడ ధిక్కరించి కూలీలచే ఎక్కువ గంటల పని చేయిస్తున్నారు. డిపార్టుమెంటుల ననుసరించి 12 మొదలు 18 గంటల వరకు పనిచేయాలి. ఈ పనులకు పీస్‌లులేవు. అదనపు పనిగంటలకు డబ్బు ఇవ్వరు. పర్మనెంటు కూలీలకు మాత్రమే సంవత్సరానికి 49 రోజులు సెలవు ఇస్తారు. సీజనల్ గావున్న కూలీలకు సెలవులులేవు. ఆదివారం సెలవు, పబ్లిక్ పండుగ సెలవు అమలుపరచరు మేనేజరు ఇష్టానుసారంబట్టి ఇంక్రిమెంట్లు ఇవ్వబడతాయి.

కూలీలలో మగవారికి రు.0-14-0, మొదలు రు 1-4-0 వరకు, ఆడవారికి రు 0-10-0 లు మొదలు రు 0-12-0 ల వరకు, పిల్లలకు రు 0-6-0 లు మొదలు రు 0-8-0 ల వరకు కూలి ఇస్తారు. మేనేజరు ఇష్టపడితే కూలి పెంచుతాడు, లేకపోతేలేదు.

యూనియన్‌ను నిర్మూలం చేయాలని మేనేజరు ప్రయత్నిస్తున్నాడు. యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారిపై జరిమానాలు విధిస్తున్నాడు. తన యిష్టానుసారం కూలి నిర్ణయిస్తున్నాడు. ఇతని అక్రమాలను అరికట్టి, ప్రభుత్వ చట్టాలను కూలీలకు పూర్తిగా వర్తింపచేయాలని కోరుతున్నాను.

ఐక్య ట్రేడ్ యూనియన్ సంస్థ నిర్మాణం

శ్రీ ఎ. కె. గోపాలన్ వివరణ

కోయంబత్తూర్, జూన్ 16

రహస్య ఓటింగ్ పద్ధతితో కార్మికులందరు ఎన్నుకొన్న ఒకే ట్రేడ్ యూనియన్ సంస్థ ఏర్పడేంతవరకు దేశంలో పారిశ్రామిక శాంతిగాని, కార్మికుల కోర్కెల పరిష్కారంగాని సాధ్యపడదని పార్లమెంటు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ అన్నారు.

నీలగిరి ప్రాంతంలోని తోటలలో వున్న మూడు ట్రేడ్ యూనియన్లు గురించి మాట్లాడుతూ 1951 తోటల చట్టాన్ని కూడా కొన్ని తోటల ప్రాంతంలో అమలు జరపడం లేదని శ్రీ గోపాలన్ అన్నారు. అరువంకాడు అనే తోట వున్న కారయిట్ ఫ్యాక్టరీలో 500 మంది అదనపు కార్మికులున్నారని ఇటీవల ప్రకటించారు. యజమానులు నిరంకుశంగా ఈ చర్యకు దిగారు. ఫ్యాక్టరీ ఉత్పత్తిని అధికం చేయడానికి స్థానిక కార్మిక సంఘం ఎన్నో ప్రయత్నాలు చేసింది కాని యజమానులు లక్ష్య పెట్టలేదు.

కేంద్ర ప్రభుత్వం తేయాకు ఎగుమతులకు సాయంచేసి చిన్న ఉత్పత్తిదార్లను బలపరచాలని శ్రీ గోపాలన్ అన్నారు.

600 ఎకరాలలో టేకుచెట్ల నిర్మూలన

మద్రాసు ప్రభుత్వం అనాలోచిత చర్యపై శ్రీ గోపాలన్ ఖండన

కోయంబత్తూరు, జూన్ 16

కోయంబత్తూరు సబ్ డివిజన్‌లోని రిజర్వు అడవులలోంచి టేకుచెట్లు కొట్టివేయకుండా ఆపవలసిందని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రికి తాను తంతి పంపించినట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులయిన శ్రీ ఎ. కె. గోపాలన్ ఇక్కడన్నారు.

నీలగిరులనుంచి శ్రీ ఎ. కె. గోపాలన్ నేడే ఇక్కడకు వచ్చారు. మద్రాసు ప్రభుత్వం 600 ఎకరాలలో వున్న టేకు చెట్లనేగాక మొక్కల్ని కూడా కొట్టివేయడానికి అనుమతించినట్లు విని తాము ఆశ్చర్యపడ్డామనీ, ఆ విధంగా కొట్టివేసే టేకు కర్రఖరీదు 8 కోట్ల రూపాయలుంటుందనీ ఆయన అన్నారు.

ముందు నెల పార్లమెంటు సమావేశం అయినప్పుడీ సమస్యను తాము ఎత్తుకొంటామని కూడా ఆయన అన్నారు.

శేరిదింటకుర్రు అగ్ని బాధితులకు సాయం

శేరిదింటకుర్రు, జూన్ 18

గుడివాడ తాలూకా శేరిదింటకుర్రు అగ్ని బాధితులకు తిరిగి ఇళ్ళు కట్టుకునేందుకుగాను ప్రభుత్వం రెండు నిట్టాళ్ళ పూరి పాకలవారికి ఇరవైకి రు. 20 లు, మూలాల పూరిపాకల వారికి రు. 25 ల చొప్పున మంజూరు చేసింది.

గ్రామంలో ఉదారస్వభావులైన నలుగురు యువకులు కొంత కలప, తాటాకులు ఉచితంగా ఇచ్చారు.

పాలనావ్యవహారాల్లో పాలకవర్గపార్టీ పాత్ర

కాంగ్రెసు వాదుల సభలో శ్రీ నెహ్రూ వివరణ

నరోరా, జూన్ 17

దేశంలోని రోజువారీ పరిపాలనా వ్యవహారాల్లో అధికారంలోని పార్టీతో కాంగ్రెసువాదులు ఒకరకమైన మధ్యేమార్గం అనుసరించడం అవసరమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

"బ్రిటన్‌లో అనుసరించే పద్ధతికీ, రష్యా, చైనా తదితరదేశాల్లో అనుసరించేపద్ధతికీ మధ్యేమార్గం మనదేశంలో అనుసరించడం అవసరం."

ఇక్కడ ఉత్తరభారత కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమస్యపై ఆయన నిలా అన్నారు:

బ్రిటన్‌లాంటి దేశాల్లో కన్సర్వేటివ్ పార్టీకిగాని, లేబర్ పార్టీకిగాని పరిపాలనా వ్యవహారాలలో ఏమంత జంటిబంధం వుండదు. కాని రష్యా, చైనా లాంటి దేశాల్లో కమ్యూనిస్టుపార్టీయే ప్రభుత్వాధికారం నిర్వహిస్తుంది.

కాంగ్రెసువారు న్యాయంగా వ్యవహరిస్తారనే ప్రజలు విశ్వసించే రకంగా కాంగ్రెసు ఆఫీసులు అన్ని దశల్లోనూ పనిచేయాలి. దేశంలో మారుతున్న పరిస్థితుల కనుగుణ్యంగా కాంగ్రెసు కార్యకర్తలు వ్యవహరించాలి.

సాంకేతిక నైపుణ్యత, శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందడంతో సిద్ధాంతాలుకూడా మార్పు చెందుతున్నాయి. ఏ రాజకీయపార్టీ అయినా నూతన పరిస్థితులలో జీవించాలంటే మార్పుల కనుగుణ్యంగానే అది వ్యవహరించగలగాలి.

అరుదువలన కాంగ్రెసు వాదులు జాతీయ - అంతర్జాతీయ సమస్యలపై గోష్ఠు లేర్పరచుకొని చర్చించుకోవాలి. పుస్తకాలు, పత్రికలు చదవాలి.

పంచాయితీ ఎన్నికలు

మరికొన్ని గ్రామాల ఫలితాలు

పత్తికొండ, జూన్ 16

కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా గుత్తియర్రగుడి గ్రామ పంచాయితీబోర్డు ఎన్నికలు మొన్న జరిగాయి. ఈ క్రింది అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికయారు. శ్రీయుతులు పి. నారాయణరావు, చిప్పేవీరభద్రప్ప, పెద్ద పామన్న, హరిజన ఆలప్ప, చిటాని రామచంద్రారెడ్డి అప్పా చిన వెంకటస్వామి, సుగాలి వరే నాయక్ గార్లు. వీరిలో మొదటి ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు. మిగతా స్వతంత్ర అభ్యర్థులను కమ్యూనిస్టు పార్టీ బలపర్చింది.

తరిమెల

అనంతపురంజిల్లా తరిమెల పంచాయితీబోర్డుకు శ్రీయుతులు టి. రామచంద్రారెడ్డి, యెల్లూరు జయలక్ష్మి రెడ్డి, కొండూరు కేశవరెడ్డి, స్వర్గి ఆదినారాయణరెడ్డి, చింతా నాగేశం, బిలగండ్ల ఓబులేశు, కత్తెరపల్లి ఓబులేశు గార్లు పోటీలేకుండా ఎన్నికయారు. గ్రామ ఐక్యతను దృష్టియందుంచుకొని కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీలు ఏకగ్రీవ ఎన్నిక జరిగేందుకు తోడ్పడ్డాయి.

మండాది

పల్నాడు తాలూకా మండాది పంచాయితీ బోర్డుకు శ్రీయుతులు దుబ్బల సుబ్బయ్య, భీమనపాటి ఎల్లమందారెడ్డి, కొణతం వెంకటరెడ్డి, గుజ్జుల సుబ్బారెడ్డి, అనంత బసిరెడ్డి, ఉత్తెలమారి నల్లారెడ్డిగార్లు ఎన్నికయారు.

అయ్యపురాజు కొత్తపల్లి

తుని తాలూకా అయ్యపురాజు కొత్తపల్లి పంచాయితీబోర్డుకు శ్రీయుతులు శివకోటి సూర్యుడు (8), గోసుల తాళరాజు, అవడ్లమూరి రామసూర్య, చెలంకూరి రామచంద్రుడు, గాడికొయ్య చంద్రరావు, అనుసూరి అప్పారావు పెండేల అప్పన్న, పెండేల సూర్యారావుగార్లు ఎన్నికయ్యారు.

కోరుకొల్లు పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా కోరుకొల్లు పంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ గుడిపాటి సూర్యనారాయణగారు ఏకగ్రీవంగా ఎన్నికయారు. వీరు 1927 నుంచి పంచాయితీబోర్డు అధ్యక్షులుగా ఉంటూ వస్తున్నారు.

ఉరవకొండబోర్డు అధ్యకుని ఎన్నిక

అనంతపురంజిల్లా ఉరవకొండ పంచాయితీబోర్డుకు శ్రీ అబ్దుల్ రజాక్ సాహెబు ఎన్నికయారు.

బోర్డు సమావేశం తాత్కాలిక అధ్యక్షులు శ్రీ జి. సి. వెంకన్నగారి అధ్యక్షతన నిన్న జరిగింది. వీరికి వ్యతిరేకంగా పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హుశేన్ సాహెబుగారికి 6 ఓట్లు కాగా శ్రీ అబ్దుల్ రజాక్ గారికి 8 ఓట్లు వచ్చాయి.

పెడన పంచాయితీ వర్కర్సు సమావేశం

కృష్ణాజిల్లా పెడన పంచాయితీ వర్కర్సుసమావేశం ఇటీవల శ్రీదలాయి వెంకటస్వామిగారి అధ్యక్షతన జరిగింది. చర్చల అనంతరం శ్రీ ఉప్పిరిట్ల నాగేశ్వరరావుగారు అధ్యక్షులుగాను, శ్రీ దలాయి లక్ష్మయ్యగారు కార్యదర్శిగానుగల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

బహుళ ప్రయోజన కరబిస్కట్లతయారీ

కరువు ప్రాంతాలలో పంప కానికి ఏర్పాట్లు

మైసూరు, జూన్ 16

బహుళ ప్రయోజనకర ఆహార పదార్థాలతో కేంద్ర ఆహార పరిశోధన సంస్థవారు కొద్ది దినాలలోనే బిస్కట్లను తయారుచేయబోతున్నారు.

ఈ బిస్కట్లలో మూడు లక్షల బిస్కట్లలో కన్న మూడింతలు మాంసకృత్తులుంటాయి. అంతేగాదు. ఖనిజాలు, విటమిన్లు కూడా అదనంగా వుంటాయి. ఇల్లాంటివి నాలుగు బిస్కట్లు తింటే మనిషికి సాధారణంగా అవసరమయ్యే పోషక పదార్థాలలో చాలాభాగం సమకూడుతాయని ఆహార పరిశోధకసంస్థవారు ప్రకటించిన కరపత్రంలన తెలుస్తుంది.

దేశంలో అతివృష్టి, అనావృష్టి కలవ బాధపడుతున్న ప్రాంతాల ప్రజలలో ఈబిస్కట్లు ఒక్క లక్ష రూపాయలు ఖరీదయినవాటిని పంచిపెట్టడానికై ప్రధాని నెహ్రూ అనుమతించినట్లుకూడా ఆ ప్రకటన తెలుపుతుంది.



దగ్గు!

కుటుంబములో బొంగురు గొంతుక, గొంతుకలో నెప్పి తక్షణ నివారణ

టుస్సనాల్

(దగ్గు-మందు)

తీసు కొనుటవల్ల తగ్గును

(పిల్లలకు, పెద్ద వారికి అతి సులభమైన నివారణ

నాకు యెంత కాయిలాగాను అలసటగాను వుంది...

గారి మార్పుల వలన కలిగే శైత్యము, అశ్వస్థము, అతీర్ణము మొదలైన వ్యాధులనుండి పాపాయి బాధపడుతున్నప్పుడు ఇన్‌ఫెంటోనను యివ్వండి అది కాబ్బబుషధులతో అవసరమసమును చేకూర్చి బాధను తొలగించును.

ఆడుపిక నియమముల ప్రకారం తెలివితేటలతో తయారుచేయ బడుటవలన, ఇన్‌ఫెంటోన్ ముప్పది సంవత్సరములనుండి ప్రతిగృహములోను ఖాయక పడైనది.

ఇన్‌ఫెంటోన్ పాపాయి ఆనందమైన పాపాయి.

ఉచితము

హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, హైదరాబాద్.(దక్షిణ)

ఆసియా-ఆఫ్రికా విద్యార్థి మహాసభ ఫలితాలు

పాకిస్తాన్ ప్రతినిధుల వివరణ

కలకత్తా, జూన్ 17

బాండుంగ్‌లో జరిగిన ఆసియా ఆఫ్రికా విద్యార్థుల మహాసభ సాధించిన విజయాలలో ముఖ్యమైనది 29 దేశాలకు చెందిన విద్యార్థులను సన్నిహితం చేయడం అని పాకిస్తాన్ ప్రతినిధులు ఏ. పి. మోషిన్, అన్వరుల్లా ఖాన్ లన్నారు. వీరు జకార్తానుంచి కరాచీ వెడుతూ కలకత్తాలో ఆగారు.

ఇండియా పాకిస్తాన్‌లమధ్య అనేక సమస్యలపై ఏకాభిప్రాయం ఏర్పడ్డం కూడా మహాసభ సత్ఫలితాలలో ఒకటని వారన్నారు.

మహాసభ కార్యక్రమం గురించి అనేక తగాదాలు వచ్చినప్పటికీ, సామ్రాజ్యవాదాన్ని, వలస ఆధిపత్యాన్ని ప్రతిఘటించడంలో, ప్రతినిధులంతా ఏకాభిప్రాయం ప్రకటించారన్నారు. వలస విధానానికి వ్యతిరేకంగా మహాసభ ఆమోదించిన తీర్మానంపై వాగ్వాదమే జరగలేదన్నారు.

రేడియో

జూన్ 20 బుధ॥

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:

6-50 స్వాగతము; 6-55 ప్రసారమర్యాదలు; 7-0 తెలుగున వార్తలు; 7-15 గానసుధ; 7-30 మద్రాసువలె; 8-0 ఆంగ్లమున వార్తలు; 1-0 వాద్యసంగీతం; 1-30 ఫిల్మ్‌గీతాలు; 1-40 హిందీలోవార్తలు 1-50 తెలుగున వార్తలు 2-0 గీతమంజరి; 2-10 హిం. కార్యక్రమం 5-30 క్లారినెట్, 5-45 సంగీతశిక్షణ; 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తెలుగున వార్తలు, 7-15 పురాణకాలక్షేపం 7-45 బుద్ధుడు - బౌద్ధ మతము ప్రసంగం, 8-0 పరదేశి నాటిక; 8-50 విశ్రామసంగీతం, 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 కృతులు; 10-0 సమాప్తి.

మద్రాసు బి. (211.3 మీటర్లలో) ఉదయం:

6-50 స్వాగతము; 7-0 తెలుగున వార్తలు; 7-15 ఉదయగానం, 8-0 ఆంగ్లమున వార్తలు, 12-0 కార్మికులకు, 12-30 వయోలిన్, 1-0 గీతమాలిక; 1-30 ఆంగ్లమునవార్తలు 1-40 గానమంజరి; 1-50 తెలుగున వార్తలు 2-0 గీతమంజరి, 2-10 హిం. కార్యక్రమం 5-30 సుగమసంగీత్; 5-50 స్థానికప్రకటనలు; 6-0 ఆంగ్లమున వార్తలు 6-5 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగున వార్తలు, 7-15 పురాణకాలక్షేపం 8-0 పరదేశి నాటిక, 8-30 ఆంగ్లమున వార్తలు, 9-15 తుంగూలో వార్తలు 9-30 వేణువు, 10-30 సమాప్తి.

హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయం:

6-50 సుప్రభాత్; 7-0 తెలుగున వార్తలు; 7-15 కార్య॥ వివరణ; 7-45 కన్నడ వార్తలు; 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 హిందీలో వార్తలు 12-30 రాగినియేసాజ్; 12-50 మ. వార్తలు; 1-0 శాంత్, కవాలీ, 1-10 గానమంజరి; 1-50 తెలుగున వార్తలు 5-30 గీతావళి, 5-40 స్థానికప్రకటనలు; 5-45 సంగీతపాఠం; 6-0 మ. కార్యక్రమం; 6-30 గ్రామసీమ; 7-0 తెలుగున వార్తలు; 7-15 భీష్మప్రతిజ్ఞ పురాణకాలక్షేపం; 7-30 కాళిదాసరూపకం 8-30 జాతీయ కార్యక్రమం, 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 తుంగూలో వార్తలు 10-0 శాస్త్రీయసంగీతం; 11-0 సమాప్తి.

బొంబాయిసమస్యపై నెహ్రూప్రకటనకు మహారాష్ట్ర కాంగ్రెసు తీవ్ర అసంతృప్తి

తమ విధానానికి ప్రజామోదాన్ని సాధించేందుకు అవసరమైతే ప్రభుత్వ పదవులు విడనాడాలని తీర్మానం

పూనా, జూన్ 17

బొంబాయితో కూడిన సంయుక్త మహారాష్ట్ర సాధన విషయంలో ప్రదేశ్ కాంగ్రెసుఅనుసరిస్తున్నవిధానానికిప్రజల సమ్మతినిసేకరించేనిమిత్తం అవసరమైతే బాధ్యతగలకాంగ్రెసు వాదులు ప్రభుత్వంలోని తమ పదవులకు రాజీనామాలిచ్చి కృషి చేయాలని కోరుతూ మహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేడొక తీర్మానం చేసింది.

"ప్రజాతంత్ర పద్ధతులద్వారా" మాత్రమే సంయుక్త మహారాష్ట్ర లక్ష్యాన్ని సాధించాలని ఆ తీర్మానంలో పొందుపరిచారు.

సంయుక్త మహారాష్ట్ర సమస్యపై కాంగ్రెసు అధిష్టానవర్గం చేసిన తుది నిర్ణయంపట్ల మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తన తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది.

బొంబాయి రెవెన్యూ మంత్రి శ్రీ బి. యస్. హిరే ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ 60-56 వోట్లతో ఆమోదించింది.

తీర్మానంలో, ప్రభుత్వ పదవుల నుండి కాంగ్రెసువాదులు అవసరమైతే రాజీనామా యివ్వాలనే అంశాన్ని తొలగించాలని కోరుతూ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. యస్. భద్రే, స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ వై. బి. చౌహాన్‌ల ప్రతిపాదించిన సవరణ 66-56 వోట్లతో వీగిపోయింది.

ఆతరువాత మొదట శ్రీ హిరే ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలో ప్రదేశ్‌పెట్టేందుకు అందరికీ ఆమోదకరంగావుండే ఒకతీర్మానాన్ని తయారుచేసేందుకు ముగ్గురితో కూడిన ఉపసంఘాన్ని కార్యవర్గం నియమించింది. కాని ఆ ఉపసంఘం ఒక రాజీ తీర్మానాన్ని తయారుచేయడంలో విఫలమైనందున ఆ సంఘంలోనే ఒక సభ్యుడైన శ్రీ హిరే తన క్రింది తీర్మానం నేటి సమావేశంలో ప్రతిపాదించారు.

తీర్మానసారం

ఆ తీర్మానంలో యిలావుంది.—

"సంయుక్త మహారాష్ట్ర నిర్మాణంపై కాంగ్రెసు అధిష్టానవర్గం చేసిన తుది నిర్ణయంపట్ల మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చాల విచారపడుతోంది.

"మహారాష్ట్రం నుండి బొంబాయి నగరాన్ని, మరాఠీభాషా ప్రాంతాలైన బెల్గాం, కార్వారులను, సరిహద్దు ప్రాంతాల్లో వున్న యితర మరాఠీ ప్రాంతాలను మినహాయించడం మూలంగా మరాఠీ భాషా ప్రజలకు చాల అన్యాయం జరిగింది అందువలన ఈ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ కాంగ్రెస్ అధిష్టానవర్గం నిర్ణయంపట్ల తన తీవ్రమైన అసంతృప్తిని వెల్లడించుతోంది.

"అయితేనేమి అనంతరం బొంబాయి ప్రజల అభిమతాన్ని తెలుసుకొన్న మీదట బొంబాయి సమస్యను పునరాలోచించుతామని పండిత నెహ్రూ హామీ యిచ్చారు. బొంబాయి నగరం మహారాష్ట్రంలోనిఅంతర్భాగం.అందువలన దాని భవిష్యత్తు నిర్ణయించుకొనేహక్కు నివ్వడం సరియైన పద్ధతి కాదు. నగరంలోని వివిధవర్గాల ప్రజల మధ్య సుహృద్భావ సంబంధాలను ఏర్పరచే విషయాన్ని గురించి, మైనారిటీల హక్కులకు తగిన రక్షణలు కల్పించే సమస్యను గురించి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు తన వైఖరిని అనేకసార్లు స్పష్టంచేసింది. సరిహద్దు ప్రాంతాల్లోని మరాఠీభాషా ప్రాంతాలను మహారాష్ట్రంలో కేంద్రీకరించేందుకు ప్రదేశ్ కాంగ్రెసు ప్రయత్నం చేస్తుంది. ఇందుకు ప్రజాతంత్రయుత శాంతియుతమార్గాలకు విరుద్ధమైన పద్ధతులు మన విధానానికీ, ఆశయానికీ కూడా విరుద్ధమైనవే అందువలన అలాంటి పద్ధతులకు ప్రజలంతా కూరకంగా వుండాలని ఈ కమిటీ విజ్ఞప్తిచేస్తోంది.

పార్లమెంటుదే అధికారం

భారతసమాఖ్యలో మన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజాతంత్రయుత పద్ధతి యొక్కటే మార్గమనీ, ప్రజల దృష్టికి ఈ కమిటీ తీసుకొని వస్తోంది. భారతదేశ వ్యాపిదృష్ట్యా రాష్ట్రాలను పునర్నిర్మించే అంతిమ అధికారాలను మన రాజ్యాంగ చట్టం పార్లమెంటుకిచ్చినదనే విషయాన్ని కూడా ప్రజల దృష్టికి ఈ కమిటీ తెస్తోంది.

"నూతనంగా నిర్మించనున్న మహారాష్ట్రను అభివృద్ధి చేయవలసిన బాధ్యత మరాఠీ ప్రజలపై వుంది ఈ సందర్భంలో ఈ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఈ ప్రదేశంలోని కాంగ్రెసువాదుల అండను చూసుకొని ఈ బాధ్యతను నిర్వహించడానికి సిద్ధపడుతోంది. అయితే ఈ బాధ్యతను స్వీకరించే సందర్భంలో భాషాపరాష్ట్ర నిర్మాణంపట్ల ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అనుసరించే విధానానికి ప్రజలసమ్మతి, సరియైన ఆదరణ అవసరం

"ఈ దృక్పథాన్ని ప్రజలకు వివరించేందుకు తమ కార్యకర్తలు కృషిచేయవలసిందిగా కాంగ్రెసు వాదులందరిని ఈ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కోరుతోంది.

"ఈ కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వహించేందుకుగాను బాధ్యతగల కాంగ్రెసు కార్యకర్తలు అవసరమైతే ప్రభుత్వంలోని తమ పదవులను విడవాడి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి."

దేవగిరికర్ ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ జనరల్ కార్యదర్శి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ టి. ఆర్. దేవగిరికర్ తన ప్రారంభోపన్యాసంలో అసలు ఏమిజరుగుతున్నదో గమనించాలని ప్రజలకు చెప్పవలసిన సమయమాసన్నమైనదన్నారు.

మహారాష్ట్రంలోని పరిస్థితులు నేడు "ప్రమాదకరంగా" వున్నాయని ఆయన అన్నారు. అయితే ఇది ఒకరి తప్పు అనడానికి వీలులేదనీ, కాని కాంగ్రెసువాదులు ప్రస్తుత పరిస్థితిని విస్మరించరాదనీ హెచ్చరిక చేస్తూ యింకా యిలా అన్నారు.

"మహారాష్ట్ర తన సంకల్పాన్ని, నాగరికతను పోగొట్టుకొన్నట్లు కనపడుతోంది. మన లక్ష్యసాధనకు ఇతర రాష్ట్రాలప్రజల పానుభూతి అత్యంత అవసరం. కాని ఆ పానుభూతిని మనం పోగొట్టుకున్నాం. ఇందుకు నేనెవ్వరినీ నిందించడంలేదు. నేను చాల దుఃఖపడుతున్నాను. వాతావరణమంతా కలుషితమైంది. దీనినంతటినీ మనం సరిదిద్దుకోవడం అవసరం. మహారాష్ట్రులకు అన్యాయం జరిగిందనే భావిస్తే, ప్రజాస్వామిక పద్ధతులకు లోబడే దానిని తొలగించుకోడానికిప్రయత్నం చేసుకోవాలి. ఇతరులు ఏమిచేస్తున్నా కాంగ్రెసువాదులు మాత్రం ఈ పరిమితులను దాటరాదు.

స్వాతంత్ర్యాన్ని సంపాదించిన కాంగ్రెసువారికి నేడు నల్లజెండాలు

ఈ పరిస్థితులే కొనసాగితే మహారాష్ట్రలోఎన్నికలు జరపడం అసాధ్యమని నే రిదివరకే చెప్పాను. కేవల స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి కాంగ్రెసువారే బాధ్యులు కానినేడు కాంగ్రెసు నాయకులకు నల్లజెండాలు చూపెట్టబడుతున్నాయి. బొంబాయిలో వారికి అవమానాలు జరుగుతున్నాయి. ఇదంతా శోచనీయమైన విషయమే. అలాంటి పనులు చేసినవారియెడ నాకు కోపం లేదు. కాని వారు జీవితంలో ఇంకా మంచి పద్ధతులను అలవరచుకోవాలని మాత్రం నేను చెప్పగలను.

ప్రజలు తమ వోర్మిని విడనాడరాదు. మానవ చరిత్రలో అప్పుడప్పుడు ఇలాంటి ఘటనలు జరుగుతాయి కాని మన లక్ష్యం న్యాయమైనదనే విశ్వాసం మనకుంటే చివరకు మనం జయం పొందితీరుతాం అయితే ప్రజలు ప్రజాస్వామిక పరిమితులను దాటరాదు.

బొంబాయి సమస్యపై కాంగ్రెసు అధిష్టానవర్గం చేసిన నిర్ణయం మహారాష్ట్ర కాంగ్రెసుకు ఓటమి అన్నవిషయాన్ని నేను అంగీకరించను. ఎందువల్లనంటే అది కాంగ్రెసువారందరికీ వోటమే. సత్యాగ్రహం చేసినవారికీ, దౌర్జన్యచర్యలకు అవకాశమిచ్చిన వారికీ కూడా.

మహారాష్ట్రంలో వివిధ తగ్గాల వారు ఈ సమస్యపై ఏకాభిప్రాయానికి రాలేకపోవడం నిజంగా దురదృష్టకరమే. కనీసం వారు ఒకరి దృక్పథాన్ని మరొకరు అర్థంచేసుకోడానికైనా యత్నించాలి. అప్పుడైనా ఒక పరిస్థితి రూపొందడానికి వీలవుతుంది."

సమావేశ అనంతరం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఈ తీర్మానం చేయడం ద్వారామహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీవే విభంగానూ కాంగ్రెసు ప్రమశిక్షణను ఉల్లంఘించలేదన్నారు.

"గత జనవరి 28 న కేంద్ర బొంబాయి నగరంపై కేంద్రప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఆ సమస్యపై రాజీనామాలు చేయవద్దని తన సభ్యులను ప్రదేశ్ కాంగ్రెసు ఆదేశ మిచ్చింది. కాని యిప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ప్రజల భావాలను వ్యక్తంచేయడానికి మంత్రులు రాజీనామా లివ్వడమే నేడున్న మార్గం."

హిరే ప్రసంగం

శ్రీ హిరే తన తీర్మానాన్ని ప్రతిపాదించుతూ ప్రభుత్వ పదవుల్లో నుండి రాజీనామా యిస్తానన్నదం "బేదరింపుగా" తీసుకొనరాదంటూ యిలా అన్నారు:

మేము అనుకొన్నది సాధించలేకపోయాతగాబట్టి మేము రాజీనామా చేయవలసినదని భావించరాదు. బొంబాయిలో నెహ్రూ వ్రాసిన ప్రకటన మహారాష్ట్రంలోని కాంగ్రెసువాదులపై పెద్ద బాధ్యత నుంచింది. ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసు దృక్పథాన్ని వివరించగలస్థితిలో మేము లేమని నేననుకొంటున్నాను. కాంగ్రెసువాదులు ప్రభుత్వంలో గల తమ పదవులకు రాజీనామాలిచ్చి, ప్రజలవద్దకు వెళ్లినపక్షంలో వారు జయంపొందుతారని నేను రూఢిగా నమ్ముతున్నాను.

చర్చకు సమాధానం

ఆ తరువాత తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ శ్రీ హిరే యిలా అన్నారు:

"మంత్రిగావుండి కాంగ్రెసును పునరుద్ధరించగలనా, లేక రాజీనామా యిచ్చి ఆ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించగలనా అన్న విషయాన్ని నిర్ణయించుకొనే హక్కు నాకుంటాలి సంయుక్త మహారాష్ట్రి సాధనకోసం మేము ఏకోటి ఒకటి చేయాలని మహారాష్ట్రంలోని ప్రజలు కోరుతున్నారు. మాటికి 90 మంది నిరక్షరాస్యులు. అందువలన వారికి వాదనలకు నచ్చజెప్పడం సాధ్యంకాదు. అందువలన ఏదో ఒక్కచర్యద్వారా వారి కోర్కెను తృప్తిపరచవలసివుంది.

నా రాజీనామా ఫలితంగా ఈ సమయంలో మహారాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని కొందరు చేసేవాదనలను నేను అంగీకరించలేను ఆ విషయాలను చూసేందుకు ఇంకా సమర్థులైనవారున్నారు. నా మంత్రిత్వం వుండటం - వుండరాకపోవడంపై మహారాష్ట్ర ప్రయోజనాలు ఆధారపడిలేవు."

రాష్ట్రాల బిల్లుపై పార్లమెంటులో శ్రీ గాడ్గిల్ వైఖరి

పూనా, జూన్ 17

మహారాష్ట్రుల అభిమతానికి అనుగుణ్యంగా పార్లమెంటులో రాష్ట్రాల బిల్లును మార్చని పక్షంలో బిల్లుకు వ్యతిరేకంగా తానువోటు చేస్తానని శ్రీయుత్. వి. గాడ్గిల్ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో నేడు ప్రకటించారు.

బ్రిటన్-ఈజిప్టు సంబంధాలు

నిరుత్సాహ జనకంగావున్నవని బ్రిటిష్ మంత్రి ఆవేదన

లివర్‌పూల్, జూన్ 16

సూయజ్ కాలవ ప్రాంతాన్ని ఖాళీచేయడానికి బ్రిటన్ 1954 అక్టోబరులో అంగీకరించినప్పటి నుంచి, ఈజిప్టుతో తమ సంబంధాలు నిరుత్సాహజనకంగా వున్నవని బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి ఆంథోనీ నట్టింగ్ నేడన్నారు.

లివర్‌పూల్ ప్రాంతంలో ఆయన కొక సభలో మాట్లాడుతూ, ఇలా అన్నారు:

"ఆ ఒప్పందం' పరస్పర స్నేహానికి, అవగాహనకు దారితీయగలదని ఆశించాము. కాని ఈజిప్టు వైఖరి చాలఆశాభంగంకలిగించింది. ఈజిప్టుకు ఏప్రయోజనమూలేనిచోట మేముకొన్ని చర్యలుతీసుకొన్న సందర్భంలోకూడ, ఈజిప్టు ప్రముఖులూ, పత్రికలూ మమ్మల్ని నిందించిన ఉదంతాలున్నవి. ఈ విధమైన బ్రిటిష్ వ్యతిరేక ప్రచారం పలితంగా, బ్రిటన్ ఈజిప్టుల మధ్య ఉండవలసిన దానికన్నా, తక్కువ విశ్వాసంవుంది."

రాధాకృష్ణ రచనకు రష్యన్ అనువాదం

మొదటి సంపుటి ప్రచురణ

మాస్కో, జూన్ 16

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ రచన అయిన "భారతీయ తత్వశాస్త్రా"న్ని రష్యన్ భాషలోకి అనువదించి 'సోవియట్ విదేశ సాహిత్య ప్రచారశాలయం' వారు ప్రచురిస్తున్నారనీ, మొదటి సంపుటి వెలువడిందనీ 'టాస్' వార్తా సంస్థ తెలిపింది.

ఈ రష్యన్ అనువాదానికి రాధాకృష్ణ స్వయంగా ఒక ప్రత్యేక పీఠికను రాశారనికూడా 'టాస్' తెలిపింది.

"ఆధునిక భారత తత్వవేత్తలలో ఒక ప్రముఖుని రచన ఇది. ప్రాచీన భారతదేశపు తాత్విక విజ్ఞానసంపదను కూలంకషంగా పరిశోధించడంలో ఒక అసాధారణ కృషిగా ఈ గ్రంథం భారతీయ తత్వశాస్త్రచరిత్రకెక్కింది" అని 'టాస్' ఆ గ్రంథాన్ని ప్రశంసించింది.

కౌల్దారీ చట్టాన్ని అనామకం చేస్తున్న పోలీసుఉద్యోగులు

***

వరంగలుజిల్లా ములుగుతాలూకాలో

(విశాలాంధ్ర విలేఖరి)

వరంగలు, జూన్ 18 ఆపుచేసి పోలీసు ఉద్యోగులు వరంగలునుంచి కొందరు సాక్షులను తయారుచేస్తూ కేసును బలాయించేందుకు ఆలోచిస్తున్నారు.

ఇది ఇలావుండగా ఇదేభూస్వామి లక్ష్మీదేవిపేటలో 850, రామానుజపురంలో 800 యకరాల ప్రభుత్వ భూమిని దాదాపు 30 సంవత్సరాల నుంచి, ఆక్రమించి కట్టె, చిమ్మపుల్లలను, గడ్డిని ఉపయోగించుకుంటున్నాడు. రైతు సంఘం వత్తిడివల్ల పై గ్రామాలలో ప్రభుత్వంసర్వేచేయించింది. సర్వేలో భూస్వామి ఆక్రమించిన ప్రభుత్వ భూములు సుమారు1150ఎకరాలున్నట్లు తేలింది. చక్రవర్తిగారు ఈ భూమిని వదులుకుంటానని డిప్యూటి కలెక్టరుకు వ్రాసియిచ్చాడు. కాని సంవత్సరం గడిచినా ఇంతవరకు ఆ భూమిని వదులుకోలేదు. ఈ సంవత్సరం ఆ భూమిలోనున్న అడివి కట్టెను అమ్ముకున్నారి వెన్యూ అధికారులుగాని, ఫారెస్టు అధికారులుగాని పట్టించుకోలేదు..

రామానుజపురం రైతులనివేశస్థులకు 70 యకరాల అడివి కొట్టుకుంటే భూస్వామి ఆక్రమించుకొన్నాడు. ప్రభుత్వ అధికారులకు పైభూస్వామి యొక్క అన్యాయాలు, దౌర్జన్యాలు తెలిపినప్పటికి నిర్లక్ష్యంగా ఉండటంవల్ల ఈయన దౌర్జన్యాలకు అంతు లేకుండా ఉంది.

భారీ వర్షాలు మూలంగా ఇంఫాల్‌కి ఇతర ప్రాంతాలలో సంబంధాలు తెగిపోయాయి.

♦ ♦

దొంగతనంగా బంగారాన్ని చేరవేయ దలచినందుకు బొంబాయిలో ఒకరిని పోలీసులు అరెస్టుచేశారు.

కడప మోటారు డ్రయివర్ల తొలగింపు

మహమ్మద్ హుసేన్ కంపెనీ అక్రమచర్య

కడప, జూన్ 16

కడప మహమ్మద్ హుసేన్ కంపెనీలో దాదాపు పది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇద్దరు డ్రయివర్లు ఎస్. మీరానాథ్ (బ్యాడ్జి నెం. 936), టి అబ్దుల్ రహమాన్ (బ్యాడ్జి నెం. 88) గార్లను ఈనెల 5 వ తేదీనుండి అకస్మాత్తుగా, సరిఅయిన కారణం లేకుండా తొలగించారు ఈ ఇద్దరు డ్రైవర్లు మరొకమాసం దినాలలో కంపెనీనుండితొలగిపోవలసి వుంటుందని తెలిపారు. కాని కడప తేదీన డ్రైవర్లనువుసు డ్యూటీకి పోగా వారికివ్వవలసిన మేనెలజీతాలు కూడ అదనంగా, అక్రమంగా తొలగించినందుకు పరిహారంగా ఒక్కొక్కరికి ఒక నెలజీతం చెల్లిస్తామనీ, ఇక కంపెనీతో తమకెట్టి సంబంధంలేదని వ్రాసి ఇవ్వమని యజమాని కోరాడు కార్మికులు అందుకు అంగీకరించలేదు. వీరు తమ పది సంవత్సరాల కర్మీసులో కంపెనీ అభివృద్ధికై ఎంతో కృషి చేసిన కార్మికులనీ, వీరిని ఇలా అక్రమంగా తొలగించి, కొత్తవారిని తీసుకొనడం న్యాయంకాదనీ యూనియన్ చెప్పింది. కాని యజమాని తనది అక్రమచర్య అని గుర్తించలేదు.

కార్మికులకు బోనస్

ఈ జిల్లాలోని రోడ్ రవాణా ట్రాన్స్‌పోర్టు కంపెనీలలో పెద్దదైన మహమ్మద్ హుసేన్ అండ్ బ్రదర్స్, కడప యజమాని తన కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు, యూనియన్ అందోళన ఫలితంగా 31-3-1955 వ తేదీతో అంతమయే ఆర్థిక సంవత్సరానికి డ్రైవరుకు రు. 52-0-0 లు, కండక్టరుకు రు 32-0-0లు బోనసుగా చెల్లించారు.

తాడికొండ ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గంవారు యూనియన్ వుపాధ్యక్షురాలైన శ్రీమతి నూతక్కి చినరాజేలుగారి అధ్యక్షతన సమావేశమై యూనియన్ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికిగాను శ్రీ నూతక్కి చినరాజేలుగారు అధ్యక్షులుగా 11 మందితో ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

'అణ్వస్త్ర పరీక్షల నాపాలి'

అమెరికా, బ్రిటన్, సోవియట్‌లకు అఖిల భారత శాంతిసంఘం విజ్ఞప్తి

జైపూర్, జూన్ 17

అణ్వస్త్ర పాటవ పరీక్షలు, నిరాయుధీకరణ, గోవా, వలస విధాన సమస్యలపై అఖిలభారత శాంతిసంఘం నేడు నాలుగు తీర్మానాలను ఆమోదించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపడానికి అంగీకరించ వలసిందిగా శాంతి సంఘం అమెరికా, బ్రిటన్, సోవియట్ ప్రభుత్వాలను అభ్యర్థించింది అది నిరాయుధీకరణపైన, అణ్వస్త్రాల నిషేధంపైన, అంతర్జాతీయ ఒప్పందానికి ప్రథమ కర్తవ్యమాత్రమే గాక, ప్రయోగ చర్యల వల్ల అందోళన చెందుతున్న ప్రపంచ ప్రజల మనస్సులో విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుందని కూడా ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

సైనిక శక్తిని తగ్గించుకోడానికి కొన్ని దేశాలు చేసుకున్న నిర్ణయాలకు శాంతి సంఘం హర్షం వెలిబుచ్చింది. ప్రత్యేకంగా సోవియట్ ప్రభుత్వం తన సైన్యాలలోనూ, సైనిక వ్యయంలోనూ పెద్దపెట్టున కోతపెట్టడానికి నిర్ణయించడం హర్షనీయమన్నారు. ఈ విధంగానే ప్రవర్తించాలని ఇతర అగ్రరాజ్యాలకు విజ్ఞప్తిచేశారు.

అగ్రరాజ్యాలు నిరాయుధీకరణకు ఒప్పందం చేసుకుంటే, అది సైనిక సంఘాల విసర్జనకు దారితీస్తుంది. అపుడు, ఇతరదేశాలు కూడా తమ సైనిక బడ్జెట్లను తగ్గించుకోడానికి, తమ పరిస్థితులు ఏర్పడతాయి అని శాంతిసంఘం పేర్కొన్నది.

కరీంనగర్ తాలూకాలో చెరువులో తట్టు భూములపై తావాన్లు

రద్దుచేయాలని విజ్ఞప్తి

కరీంనగర్, జూన్ 13

హరిజనులు, తదితర వెనుకబడిన జాతులవారు సాగుచేసిన చెరువులోతట్టు భూములపై విధించిన తావాన్లను రద్దు చేయాల్సిందిగా కరీంనగరు తాలూకా కమ్యూనిస్టుకమిటీ విస్తృత సమావేశం ప్రభుత్వానికివిజ్ఞప్తిచేసింది.

ఈ సమావేశం మూడు రోజుల క్రితం చెర్లభూత్కూరు గ్రామంలో శ్రీ లక్ష్మారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. తెలంగాణా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ అమృతలాల్‌గారు పాలఘాట్ మహాసభ తీర్మానాలను వివరించారు.

తర్వాత ప్రభుత్వోద్యోగులలో దిన దినం పెరిగిపోతున్న లంచగొండితనాన్ని అమికీస్తూ దీన్ని నివారించేందుకు అవుసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం హరిజనులకు, ఇతరపేద ప్రజలకు నివేశన స్థలాన్ని ఇవ్వసంకల్పించింది. కాని వీటిని కేటాయించేందుకు జరుగుతున్న అవసరజాప్యాన్ని, అవకతవకలను సమావేశం తీవ్రంగా నిరసించింది ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు అవుసరమైనచర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

సమావేశానంతరం రాత్రి బహిరంగసభ జరిగింది. తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి. చొక్కారావు, లక్ష్మారెడ్డిగార్లు ప్రసంగించారు.

జోహార్లు

మదనపల్లె, జూన్ 16

మదనపల్లెతాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు కామ్రేడ్ కె నాగోజీరావుగారు ఈ నెల 2 వ తేదీన పక్షవాతంచే మరణించారు. వీరు 1951 నుండి పార్టీ సభ్యులుగానూ, అగ్రసైజుగానూ పని చేస్తూవచ్చారు.

శిస్తు కట్టవద్దనిరైతులలో ప్రచారం చేస్తున్నాడని, గ్రామ మేజస్ట్రేటును కొట్టినాడని 1954 సవంబరులో వీరిపై కేసు పెట్టబడింది. ఎనిమిది నెలల తర్వాత ఇది తప్పుడుకేసని కొట్టివేయబడింది.

తాలూకా కమిటీ కామ్రేడ్ నాగోజీరావుగారికి జోహార్లు అర్పిస్తూ, వీరి కుటుంబానికి సంతాపాన్ని తెలుపుతున్నది. కామ్రేడ్ నాగోజీరావుగారికి సమాధి కట్టించి అచ్చట జెండాను ప్రతిష్టాపించుటకు కూడా తాలూకా కమిటీ తీర్మానించింది.

బొంబాయి ఉపఎన్నిక

కేంద్రపాలన నిరసించిన అభ్యర్థి విజయం

బొంబాయి, జూన్ 17

బొంబాయి నగరం గ్రాంట్‌రోడ్ శాడ్లేల్ నియోజక వర్గంనుంచి శాసన సభకు జరిగిన ఉపఎన్నికలో స్వతంత్ర సభ్యుడు శ్రీ నానాపేర్ బరూచా ఎన్నికయ్యారు. ఈయనను ప్రజాసోషలిస్టులు బలపరిచారు.

బొంబాయి నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంచేయ సంకల్పించినందుకు నిరసనగా ఆయన తన శాసన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడ్డారు

శ్రీ బరూచాకు 18,564 వోట్లు వచ్చాయి.

శ్రీ బరూచాతో పాటు మరో ముగ్గురు కూడా నామినేషన్లు దాఖలు చేసుకొన్నారు. కాని ఉపసంహరణ తేదీ దాటిన తర్వాత వారు తమపోటీని విరమించుకొన్నారు. అందువల్ల వారికి కూడా పేరుకు కొద్దిగా వోట్లు పడ్డాయి. ఈ నియోజకవర్గంలో మొత్తం వోట్లసంఖ్య 54 వేలు. ఇందులో నాల్గవవంతు మాత్రమే వోటు చేశారు.

ఉమ్మడిగా పనికివచ్చే స్థలం పోలీసులకు!

క్విలన్ పౌరుల అక్షేపణ

క్విలన్, జూన్ 17

క్విలన్ కంటోన్మెంట్ మైదానంలో సుమారు పది ఎకరాలను ప్రభుత్వం పోలీసు క్వార్టర్లకు కేటాయించదలచినందుకు స్థానిక పౌరులు అక్షేపణ తెలియజేస్తూ నిన్నటిదినం జరిగిన ఒక సభలో తీర్మానించారు.

ఈ మైదానం పట్టణ ప్రజలకు ఉమ్మడిగా పనికివచ్చే ముఖ్యస్థలమని, దీనిని ఇతర ప్రయోజనాలకు ఉపయోగించరాదని కోరారు.

ప్రభుత్వ చర్యకు నిరసనగా ఈ నెల 25 వ తేదీన హర్తాల్ జరపాలని పిలుపు ఇచ్చారు.

ప్రధాని నిర్ణయానికి నాగపూర్‌పట్టణ కాంగ్రెసు ఆమోదం

నాగపూర్, జూన్ 17

అయిదేండ్ల వరకూ బొంబాయి నగరం కేంద్రపాలిత ప్రాంతంగా వుండాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను ఆమోదిస్తూ నాగపూర్ పట్టణ కాంగ్రెసు కమిటీ నిన్న సాయంత్రం సమావేశమై ఒక తీర్మానం చేసింది.

బొంబాయి భవిష్యత్తు పై నెహ్రూ తీసుకొన్న వైఖరి ప్రస్తుత పరిస్థితులలో సత్యంగావున్నదని ఆ తీర్మానంలో వుంది

ప్రధాన మంత్రి ప్రకటనకు ప్రజలంతా బద్ధులై, కొంతమంది మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులు సృష్టించిన విషపూరిత వాతావరణాన్ని తొలగించడానికి సహాయ పడాలని కోరారు.

పట్టణ కాంగ్రెసు కమిటీ మరొక తీర్మానం చేస్తూ బొంబాయి భవిష్యత్తు నిర్ణయించబడేవరకూ మహారాష్ట్ర రాజధానిని నాగపూర్‌లో నెలకొల్పాలని కోరారు.

మహారాష్ట్రంలోని విదర్భకు ఒక ప్రాంతీయ కమిటీని ఏర్పరచాలని కూడా కోరారు.

సుమారు రెండువందలమంది కార్యకర్తలు హాజరైన ఈ సమావేశానికి శ్రీ ఈశ్వర దేశముఖ్ అధ్యక్షత వహించారు.

పెట్టుబడులకు ప్రభుత్వ హామీ

జనరల్ బాబెర్ షంషేర్‌జంగ్ బహదూర్ రాణా విజ్ఞప్తి

కాఠ్మండూ, జూన్ 17

పెట్టుబడులకు ప్రభుత్వం కార్యత వహిస్తే దేశంబయటనున్న తమ పెట్టుబడులను తీసుకు వచ్చేయ్యడానికి సిద్ధంగా వున్నానని నేపాల్ మాజీ సర్వసేనాధిపతి జనరల్ బాబెర్ షంషేర్ జంగ్ బహదూర్ రాణా అన్నారు.

దేశాభివృద్ధి ప్రణాళిక నిర్వహణకై కావలసిన ధనాన్ని ధనికులయిన నేపాలీలే ఇవ్వడానికి ముందుకురావాలని నేపాల్ ప్రధాని టంకా ప్రసాద్ ఆచార్య చేసిన ప్రకటనకు సమాధానంగా జనరల్ బాబెర్ ఈ ప్రకటన చేశారు.

జనరల్ బాబెర్ అరవైతొమ్మిదేళ్ళవాడు. రాణాల ప్రధాన మంత్రిత్వం కొనసాగడమే జరిగివుంటే ఆఖరు రాణా తర్వాత ప్రధాని కావలసినవాడు. రాణాల పెత్తనం పడిపోగానే ఈయన దేశంవిడిచిపోయాడు. మహేంద్ర రాజు పట్టాభిషేకానికి మరల గతమాసంలో వచ్చాడు. ఈయన కుటుంబానికి భారతదేశంలో చాల పెట్టుబడులున్నాయి.

పత్రికా రచయితలు అందరికీ సభ్యత్వం

దక్షిణభారత ఫెడరేషన్ ప్రత్యేకసమావేశంలోనిర్ణయం

మద్రాసు, జూన్ 17

ఎట్టిమరతులు లేకుండా పత్రికా రచయితలందరికీ సభ్యత్వం ఇవ్వాలని దక్షిణభారత పత్రికారచయితల ఫెడరేషన్ ప్రత్యేక సమావేశంలో నిర్ణయించారు.

మద్రాసు పత్రికా రచయితల యూనియన్ వంటి ట్రేడ్‌యూనియన్ సంస్థలలోవున్నవారికిఇటువంటి ఇదివరలో అవకాశం ఇచ్చేవారుకాదు.

పత్రికా రచయితల చట్టంలో కల్పించిన కాంట్రాక్టుల భద్రతలను 1955 డిసెంబరు 20 నుండి అమలు జరిపించాలని కేంద్ర ప్రభుత్వంలో కోరారు.

నివేశనస్థలం అమ్మకం

బెజవాడ, సత్యనారాయణపురంలోని రైలుస్టేషనుకు ఉత్తరముగానూ సెంట్రలు ఎక్సైజు ఆఫీసుకు ఎదురుగానున్నవి మా మిడిచెట్ల స్థలం షుమారు మూడు వేల చదరపు గజములు అమ్మబడును. వివరములు లీలా మహాలుకు సమీపములోనున్న నెం. 28-2-271 రు యింటిలో తంగెళ్ల రామారావుగారివల్ల తెలియగలవు.

ఒక నెలవరకు మాత్రమే తగ్గింపు ధర నమ్ము నెలకో 3 సంవత్సరములు గ్యారంటీ.

జర్మన్ అలారం	రూ.	13/-
గ్రోసు	రూ.	15/-
పాకెట్ వాచ్	రూ.	8/-

నెం 101 సైజు 9½
వాటర్ ప్రూఫ్
15 జ్యూయెల్స్ రూ. 36/-
17 " రూ. 40/-
21 " రూ. 56/-

నెం 102 సైజు 9½
రోల్డ్ గోల్డ్
8 జ్యూయెల్స్ రూ. 18/-
15 " రూ. 26/-
17 " రూ. 37/-

నెం 103 సైజు 7½
రోల్డ్ గోల్డ్
8 జ్యూయెల్స్ రూ. 28/-
15 " రూ. 33/-
15 " డైరెక్టు సెకండ్ 35/-

SISTA WATCH CO.
POST BOX 2508, BOMBAY 2

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త — కాట్రగడ్డ రాజగోప